# అధికారం ఉన్నా లేకున్న తగ్గని చరిష్మా






**విస్సన్నపేట,జనవరి 1 (వార్తాప్రభ) :** దివంగత నేత వైయస్ రాజశేఖర రెడ్డి కాంగ్రెస్ పాలనకంటే ముందు నుండి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వ్యవస్థాపకులు వైఎస్ జగన్మోహన రెడ్డి పార్టీ ఆవిర్భావంతో ఆయన అడుగులో అడుగు వేసిన మద్ది రెడ్డి సూర్యనారాయణ రెడ్డి రాజకీయ చతురత తెలియని వారు ఉండరు అంటే అతిశయోక్తి కాదని సర్వత్రా వినిపిస్తుంది. పలు ప్రభుత్వ పాఠశాలలు ,ఆసుపత్రులు, పేదలు ఇంటి నిర్మాణాల నుండి వివాహాది శుభకార్యాలు తోపాటు నిన్న మొన్నటి వరకు ఫీల్డ్ లో ఉన్న సీనియర్ రిపోర్టర్ల గృహ నిర్మాణాలకు సైతం ఆయన చేయూతతో పురోగమన దిశలో అడుగులు వేసిన వారే ఉన్నారు అన్నది జగమెరిగిన సత్యం. మండలంలో రిజర్వేషన్ల ప్రాతిపదికన ఏ గ్రామంలో ఈ కుటుంబం నుండి ఎవరు పోటీ చేస్తే వార్డు, ఎంపీటీసీ, గ్రామ సర్పంచ్ గా గెలుస్తారన్నది సామాజిక వర్గాల పరంగా గణాంకాలు లెక్కించి క్షణాలలో చెప్పగలిగిన రాజకీయ చాణకుడు అని ఆయన ట్రాక్ రికార్డు చెపుతోంది .గ్రామ సర్పంచ్ గా జడ్పిటిసి గా తిరువూరు నియోజకవర్గ పరిధిలో ఏఎంసీ చైర్మన్ గా ఆయన ప్రత్యక్షంగా సేవలందించిన మండలంలో పరోక్షంగా సేవలందించిన పార్టీ పరంగా కలిసిన ప్రతి ఒక్క ప్రజా ప్రతినిధి సుపరిపాలన జన రంజకంగా సాగేందుకు ఆయన డైరెక్షన్ లోనే అడుగులు వేయటం జరుగుతోందని తెలుస్తోంది. నూతన సంవత్సర సందర్భంగా మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు పిల్లి మెర్సీ వనజాక్షి రాజేష్ గృహానికి మండలంలో మండల ప్రజా పరిషత్ పరిధిలోని ఎంపీడీవో చిన్న రాట్నాలు తోపాటు పలు శాఖల అధికారులు సిబ్బంది ప్రజాప్రతినిధులు వెళ్లి శుభాకాంక్షలు చెప్పిన విసన్నపేట మండలంలో రాష్ట్ర స్థాయి నాయకులు మద్దిరెడ్డి సూర్యనారాయణ రెడ్డి( సూరి రెడ్డి) కలిసేందుకు అంతకుమించి వందలాదిమంది శుభాకాంక్షలు చెప్పేందుకు బారులు తీరటం జరిగింది. జడ్పిటిసి భీమిరెడ్డి లోకేశ్వర రెడ్డి ,ఎంపీపీ పిఎం వనజాక్షి రాజేష్ దంపతులు, డి దామోదర్ రెడ్డి ,సీనియర్ నాయకులు మాజీ వైస్ ఎంపీపీ ఓలేటి దుర్గారావు ప్రస్తుత వైస్ ఎంపీపీలు రెడ్డి వెంకట శ్రీనివాసరావు గాజుల శ్రీనివాసరావు, విస్సన్నపేట గ్రామ సర్పంచ్ సాదుపాటి నాగమల్లేశ్వరి కోటేశ్వరరావు దంపతులు పుట్రెల గ్రామ సర్పంచ్ స్వాతి దంపతులు, తాతకుంట సర్పంచ్ పి వెంకటేశ్వరరావు, విసన్నపేట గ్రామ పార్టీ అధ్యక్షులు ఎన్ వి కుటుంబరావు తాతకుంట్ల ఎంపీటీసీ మేడా తిరుపతిరావు, సీనియర్ వైసిపి నాయకులు నాగ చారి, తెల్లదేవరపల్లి ఎంపీటీసీ చాట్లమణి ,పుట్రెల మాజీ సర్పంచ్ లింగాల వెంకటరత్నం, జయకర్ అబ్బినేని కృష్ణ వెంగళ బ్రదర్స్ తదితరులు పాల్గొన్నారు.

# సంక్రాంతికి ప్రత్యేక రైళ్లు: జనవరి 2 నుంచి బుకింగ్




**విజయవాడ,జనవరి 1 (వార్తాప్రభ) :** సంక్రాంతి పండుగకు హైదరాబాద్ నుంచి కాకినాడ వెళ్లాలనుకొనేవారికి గుడ్‌న్యూస్. పండగ రద్దీ దృష్ట్యా దక్షిణ మధ్య రైల్వే ఆరు ప్రత్యేక రైళ్లు ఏర్పాటు చేసింది. కాచిగూడ – కాకినాడ టౌన్‌బీ హైదరాబాద్– కాకినాడ టౌన్ మధ్య ప్రత్యేక సర్వీసులను నడపనున్నట్లు ప్రకటించింది. ఈ ప్రత్యేక రైళ్లు జనవరి 9, 10, 11, 12 తేదీల్లో రాకపోకలు సాగించనున్నాయి. ఈ రైళ్లకు టికెట్ రిజర్వేషన్ల బుకింగ్ సదుపాయం జనవరి 2వ తేదీ ఉదయం 8గంటల నుంచి అందుబాటులో ఉంటుందని దక్షిణ మధ్య రైల్వే సీపీఆర్వో ఎ.శ్రీధర్ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ రైళ్లలో సెకండ్ ఏసీ, థర్డ్ ఏసీ, స్లీపర్, జనరల్ బోగీలు ఉంటాయని పేర్కొన్నారు. కాచిగూడ – కాకినాడ టౌన్ రైలు (07653) జనవరి 9, 11 తేదీల్లో రాత్రి 8.30గంటలకు కాచిగూడలో బయల్దేరి మరుసటి రోజు ఉదయం 8గంటలకు కాకినాడ పట్టణానికి చేరుకోనుంది. అలాగే, కాకినాడ టౌన్ –కాచిగూడ రైలు (07654) ఈ నెల 10, 12 తేదీల్లో కాకినాడలో సాయంత్రం 5.10గంటలకు బయల్దేరి మరుసటి రోజు ఉదయాన్నే 4.30గంటలకు కాచిగూడకు చేరుకోనుంది. ఈ రైళ్లు మల్కాజ్‌గిరి, చర్లపల్లి, నల్గొండ, మిర్యాలగూడ, పిడుగురాళ్ల, సత్తెనపల్లి, గుంటూరు, విజయవాడ, ఏలూరు, తాడేపల్లిగూడెం, నిడదవోలు, రాజమండ్రి, సామర్లకోట స్టేషన్లలో ఆగనున్నాయి. అలాగే, హైదరాబాద్ –కాకినాడ పట్టణం రైలు (07023) జనవరి 10వ తేదీన సాయంత్రం 6.30గంటలకు హైదరాబాద్‌లో బయల్దేరి మరుసటి రోజు ఉదయం 7.10 గంటలకు కాకినాడ చేరుకుంటుంది. తిరుగు పయనంలో ఈ రైలు (07024) జనవరి 11వ తేదీన రాత్రి 8గంటలకు కాకినాడలో బయల్దేరి మరుసటి రోజు ఉదయం 8.30గంటలకు హైదరాబాద్ చేరుకుంటుంది. ఈ రైలు సికింద్రాబాద్, నల్గొండ, మిర్యాలగూడ, పిడుగురాళ్ల, సత్తెనపల్లి, గుంటూరు, విజయవాడ, గుడివాడ, కైకలూరు, ఆకివీడు, భీమవరం టౌన్, తణుకు, నిడదవోలు, రాజమండ్రి, అనపర్తి, సామర్లకోట స్టేషన్ల మీదుగా రాకపోకలు కొనసాగించనున్నాయి.

# ఎమ్మెల్యేకి శుభాకాంక్షలు చెప్పిన టిడిపి శ్రేణులు



**విస్సన్నపేట,జనవరి 1 (వార్తాప్రభ) :** తిరువూరు శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావుకు ఎన్టీఆర్ జిల్లా టిడిపి ఆర్గనైజింగ్ కార్యదర్శి నెక్కలపు శ్రీనివాసరావు( దాబా శ్రీను), తెలుగు యువత ఎన్టీఆర్ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి తుమ్మలపల్లి అనిల్ లు ఫ్లవర్ బొకే, ఆక్సిజన్ అందించే మొక్కను అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లలితా సూపర్ మార్కెట్ పార్ట్నర్ రామకృష్ణ పాల్గొన్నారు. ఆర్యవైశ్య పెద్దలు తిరువూరు ఏఎంసీ వైస్ చైర్మన్ కుక్కడపు వెంకట నాగేశ్వరరావు, అనుమోలు శివ బాజీ, శ్రీ గంగా పార్వతీ సమేత చంద్రశేఖర స్వామి వారి ఆలయ మాజీ చైర్మన్ చంద్రశేఖర్ తదితరులు పట్టు శాలువాతో ఘనంగా సత్కరించి సుగంధ పరిమళాలు వెదజల్లే మొక్కతో శుభాకాంక్షలు తెలిపారు. వారితోపాటు మురుగుల ప్రసాద్, కిలారి అప్పారావు పి వెంకట నారాయణ తదితరులు కూడా విడి విడిగా పాల్గొని శుభాకాంక్షలు చెప్పారు

# క్రీస్తు దాసుల సియం ప్రార్థన మందిరం లో నూతన సంవత్సర వేడుకలు..



**పెనుగంచిప్రోలు,జనవరి 1 (వార్తాప్రభ) :** క్రీస్తు దాసుల సీఎం ప్రార్థన మందిరంలో నూతన సంవత్సర వేడుకలు పాస్టర్ ఐలుపోగు జయరాజు పాస్టర్ ఐలుపోగు రాజేష్ పాల్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన్నారు , పెనుగంచిప్రోలు గ్రామంలో బుధవారం చెరువు కట్ట బజారు నందు బైపాస్ రోడ్ లో క్రీస్తు దాసుల సీయోను ప్రార్థన మందిరం ఆవరణలో నూతన సంవత్సరం సెలబ్రేషన్ ఘనంగా నిర్వహించారు, ఈ కార్యక్రమం సందర్భంగా వారు మాట్లాడుతూ,క్రీస్తు దాసుల సీయోను ప్రార్థన మందిరం నూతన నిర్మాణంలో మొట్టమొదటిసారిగా నూతన సంవత్సరం సందర్భంగా ప్రార్థనలో సెలబ్రేషన్లు పెద్ద ఎత్తున జరిపారు, ఈ నూతన సంవత్సరం సందర్భంగా క్రీస్తు దాసుల సీయోను మందిరం ఆవరణలో నూతనంగా ఏర్పాటు చేసిన మందిరానికి సంబంధించి కొత్తగా పాస్టర్ ఐలుపోగు జయరాజ్ రాజేశ్వరి ఐలుపోగు రాజేష్ పాల్ ఐలుపోగు గ్రేస్ మరియుముఖ్య అతిథులుగా పాల్గొన్న వాక్యోపకుదేశకులు గుంటూరు జిల్లా పాస్టర్ డాక్టర్ క్రిష్టి ప్రదిప్ రాజ్ ముఖ్య అతిథులుగా పాల్గొని వాక్యోపదేశం చేశారు, అనంతరం సీయోను ప్రార్థన మందిరానికి సంబంధించిన లోగోను ఆవిష్కరించారు, ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు సంఘ మహిళలు సంఘ సభ్యులు దేవుని బిడ్డలు అందరూ పాల్గొన్నారు.

# సమైక్య ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు




**తిరువూరు,జనవరి 1 (వార్తాప్రభ) :** తిరువూరు పట్టణ బోస్ బొమ్మ సెంటర్ సమైక్య ప్రెస్ క్లబ్ నందు ఈరోజు నూతన సంవత్సర సందర్భంగా కేక్ కట్ చేసి సమైక్య ప్రెస్ క్లబ్ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేసిన వివిధ పార్టీల నేతలు ఈ కార్యక్రమం లో తిరువూరు పట్టణ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు 17 వ వార్డు కౌన్సిలర్ అబ్దుల్ హుస్సేన్ , టీడీపీ ఎక్స్ కో ఆప్షన్ మెంబర్ అబ్దుల్ కరీమ్, వైసీపి నాయకులు 15 వ వార్డు కౌన్సిలర్ మోదుగు ప్రసాద్ , 9 వ వార్డు కౌన్సిలర్ మూడు దుర్గా రావు సీనియర్ కాంగ్రెస్ నాయకులు జీవన్ బాబు , సౌత్ ఇండియా హ్యూమన్ రైట్స్ ఉపాధ్యక్షులు మరియు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర బీసీ సెల్ నాయకులు గంజ కృష్ణ మోహన్ , తిరువూరు నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి నాగుల్ మీరా, సిపిఐ పట్టణ కార్యదర్శి మాలపాటి ఉదయ్ , ఎన్టీఆర్ జిల్లా సిపిఎం కార్యదర్శి వర్గ సభ్యులు మేకల నాగేంద్ర ప్రసాద్ , బీజేపీ పట్టణ అధ్యక్షులు నాళ్ల సురేష్ , తదితరులు పాల్గొన్నారు.

# నూతన సంవత్సర వేడుకల్లో జడ్పిటిసి రత్నకుమారి




**కృత్తివెన్ను,జనవరి 1 (వార్తాప్రభ) :** ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవించాలని జడ్పిటిసి మహిళా రత్నకుమారి ఆశించారు. బుధవారం నూతన సంవత్సర వేడుకల్లో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నూతన సంవత్సరంలో ప్రతి కుటుంబం ఆర్థికంగా సామాజికంగా పురోగతి సాధించాలని అన్నారు. పడతడికా శృంగార చర్చి నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రార్థన మందిరాలకు ఫ్రూట్స్ మరియు స్వీట్స్ పంపిణీ చేశారు.

# వీరవల్లి కామధేను ఫ్యాక్టరీ ఆవరణ నందు ఆవు, దూడ విగ్రహాలని ఏర్పాటు




**హనుమాన్ జంక్షన్,జనవరి 1 (వార్తాప్రభ) :** నూతన సంవత్సరం సందర్భంగా వీరవల్లి కామధేను ఫ్యాక్టరీ ఆవరణ నందు ఆవు , దూడ విగ్రహాలని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో చైర్మన్ శ్రీ చలసాని ఆంజనేయులు, మేనేజింగ్ డైరెక్టర్ కొల్లి ఈశ్వరబాబు, ఆపరేషనల్ జి యమ్ లక్ష్మణరావు, ప్లాంట్ మేనేజర్ సరిత, జిల్లా బోర్డ్ డైరెక్టర్ శనగల వెంకట శివజ్యోతి, ట్రస్ట్ బోర్డ్ సభ్యులు పిన్నమనేని లక్ష్మిప్రసాద్, పలువురు సంఘ అధ్యక్షులు, వేతన కార్యదర్శి లు, మేనేజర్ లు, సూపర్ వైజర్లు, సిబ్బంది పాల్గొన్నారు. తదనంతరం అందరూ చైర్మన్ శ్రీ చలసాని ఆంజనేయులు కి పుష్ప గుచ్ఛములతో నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం నూతన సంవత్సరం సందర్భంగా హనుమాన్ జంక్షన్ లోని ఆశాజ్యోతి అనాథ ఆశ్రమం నందు పిల్లలకు బ్రెడ్ మరియు పండ్లు చైర్మన్ శ్రీ చలసాని ఆంజనేయులు చేతుల మీదగా పంపిణీ చేశారు.

# ఆద్యాత్మిక చానల్ కు సిల్వర్ ప్లే బటన్..



**అవనిగడ్డ,జనవరి 1 (వార్తాప్రభ) :** కూచిపూడికి చెందిన భాగవతుల శ్రీ నాగమణి నిర్వహిస్తున్న ఆద్యాత్మిక యూట్యూబ్ చానల్ తెలుగు లార్డ్స్ బ్లెస్సింగ్స్ లక్షమంది సబ్స్క్రయిబర్స్ ను సాదించి సిల్వర్ ప్లే బటన్ అవార్డు సొంతం చేసుకుంది. యూట్యూబ్ యాజమాన్యం పంపించిన సిల్వర్ ప్లే బటన్ అవార్డును కూచిపూడి కళాకారుల ఇలవేల్పు శ్రీ బాలా త్రిపుర సుందరి సమేత రామలింగేశ్వర స్వామి వారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆమె తల్లి భాగవతుల జయలక్ష్మి చేతులమీదుగా అందుకుంది. కూచిపూడి కళాపీఠం వైస్ ప్రిన్సిపాల్ ఉస్తాద్ బిస్మిల్లా ఖాన్ యువ పురస్కారం అవార్డు గ్రహీత డాక్టర్ చింతా రవి బాలకృష్ణ, గ్రంధాలయ పాలకులు వై.వి.ఫణికుమార్ తదితరులు కార్యక్రమంలో పాల్గొని శ్రీనాగమణిని సత్కరించి అభినందించారు.

# అన్నదానం కు 10 వేల 116/- రూ విరాళం



**పెనుగంచిప్రోలు,జనవరి 1 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు లో వేంచేసి వున్న శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానం నిత్య అన్న దానం కు ఎల్లంపల్లి పూర్ణచంద్రరావు, ధర్మపత్ని లీల రాజ్యలక్ష్మి పోచంపల్లి జగ్గయ్యపేట మండలం వాస్తవ్యులు శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానము అన్నదానం నిమిత్తం 10,116 (పది వేల నూట పదహారు) విరాళంగా ఇచ్చారు. చైర్మన్ జంగాల శ్రీనివాసరావు , ఆలయ ఏ ఈ ఓ, తిరుమలేశ్వర రావు మరియు ధర్మకర్తల మండలి సభ్యులు వారికి బుధవారం అందజేశారు. దేవస్థానం తరుపున దర్శనం కల్పించి ఆశీర్వచనం చేసి శేష వస్త్రాలు తీర్థప్రసాదాలు అందించడం జరిగినది.



**నూజివీడు శాసనసభ్యులు, మంత్రివర్యులు కొలుసు పార్థసారథి ని కలసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసి కలియుగ దేవుడైన శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ప్రతిమను మడుపల్లి గోపాలకృష్ణ కుమార్ అందజేశారు. ఈ కార్యక్రమంలో గోపాలకృష్ణ గోఖలే చిట్టినేని శివరామకృష్ణ, చౌటపల్లి విక్టర్ బాబు పాల్గొన్నారు**

–ఆగిరిపల్లి,జనవరి 1 (వార్తాప్రభ) :

# రంగన్నగూడెం సి.యస్.ఐ చర్చిలో నూతన సంవత్సర వేడుకలు



**హనుమాన్ జంక్షన్, జనవరి 1 (వార్తాప్రభ) :** కృష్ణాజిల్లా బాపుల పాడు మండలం రంగన్నగూడెం గ్రామంలోని సి.యస్.ఐ చర్చిలో సంఘకాపరి బట్టు చంద్రరావు ఆధ్వర్యంలో ప్రజాప్రతినిధులు, సి.యస్.ఐ చర్చి కమిటీ సభ్యులు, టి.డి.పి నాయకులు నూతన సంవత్సర కేక్ కట్ చేసి క్రైస్తవ సోదర సోదరీమణులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భముగా ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు సౌజన్యంతో 40 మంది నిరుపేద మహిళలకు ఉచితంగా చీరలు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమము లో గ్రామ సర్పంచ్ కసుకుర్తి రంగామణి, ఎమ్.పి.టి.సి సభ్యులు పుసులూరు లక్ష్మీ నారాయణ, యమ్.పి.సి.ఎస్ అధ్యక్షులు మొవ్వా శ్రీనువాసురావు, గ్రామ టి.డి.పి అధ్యక్షులు మె–వ్వా వేణుగోపాల్, జిల్లా టిడిపి ఎస్సీసెల్ కార్యవర్గ సభ్యులు కనకవల్లి శేషగిరిరావు, సి.యమ్.ఐ చర్చి కమిటీ సభ్యులు దోమవరపు బాబూరావు, ఇలపర్తి సంషోను, తలారి యోహాను, అలుగుల ఆనందబాబు, కనకవల్లి యాకోబు తదితరులు పాల్గొన్నారు.

# అంకమ్మ అమ్మ వారి వెండి తాపడం కు 50 వేలు విరాళం



**పెనుగంచిప్రోలు,జనవరి 1 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు లో వేంచేసి వున్న శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానం లో వున్న అంకమ్మ అమ్మ వారి వెండి తాపడం కు భూక్య శివాజీ ధర్మపత్ని లక్ష్మీదేవి, గాజువాక విశాఖపట్నం వాస్తవ్యులు అంకమ్మ అమ్మవారి వెండి తాపడం నిమిత్తం రూ.50,000 (యాభైవేల రూపాయలు) విరాళంగా చైర్మ న్ జంగాల శ్రీనివాసరావు, సహాయకార్యానిర్వహణ అధికారి, తిరుమలేశ్వర రావు కు అందజేయడం జరిగింది. వారికి దేవస్థానం తరుపున దర్శనం కల్పించి ఆశీర్వచనం చేసి శేష వస్త్రాలు తీర్థప్రసాదాలు అందించడం జరిగినది..

# నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే



**హనుమాన్ జంక్షన్,జనవరి 1 (వార్తాప్రభ) :** గన్నవరం నియోజకవర్గ ప్రజలకు ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. 2025 ప్రజల ఆనందాల సంవత్సరం కావాలని, ప్రతి ఇంటా నూతన సంవత్సరంలో సుఖ సంతోషాలు వెల్లివిరియాలని, సంపద, సమృద్ధి కలగాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు సహకారంతో ఆరు నెలల కాలంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టమని, అదే విధంగా నూతన సంవత్సరంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టే విధంగా కృషి చేస్తానని తెలిపారు. నూతన సంవత్సరంలో నియోజకవర్గ ప్రజలు ఆశీస్సులు, దీవెనలు అందించాలని కోరారు. కొత్త ఆశలు, సరికొత్త ఆశయాలతో 2025కి స్వాగతం పలుకుదామని ఎమ్మెల్యే యార్లగడ్డ పిలుపునిచ్చారు.

# మైలవరంలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు..



**మైలవరం,జనవరి 1 (వార్తాప్రభ) :** స్థానిక శాసనసభ్యుని వారి కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు బుధవారం సాయంత్రం ఘనం గా జరిగాయి. ఈ వేడుకల్లో మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు పాల్గొన్నారు. తెలుగు యువత మైలవరం నియోజకవర్గ అధ్యక్షులు లంక లితీష్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో ఎమ్మెల్యే కృష్ణప్రసాదు కేకు ను కట్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. లితీష్ మిత్ర బృందం గజమాలతో ఎమ్మెల్యే కృష్ణప్రసాదు ని ఘనంగా సత్కరించారు. వివిధ శాఖ ల కు చెందిన అధికారులు, సిబ్బంది, మైలవరం కెడిసిసి బ్యాంక్ మేనేజర్, సిబ్బంది, గ్రామ సర్పంచ్ మంజు భార్గవి, ఎన్డీఏ కూటమి నాయకులు ఎమ్మెల్యే కృష్ణ ప్రసాదు ను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

**వార్తా ప్రభ దినపత్రిక 2025 క్యాలెండర్ ఆవిష్కరణ:** మైలవరం శాసనసభ్యుని వారి కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన నూతన సంవత్సర వేడుకలకు హాజరైన ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాదు వార్తా ప్రభ దినపత్రిక 2025 క్యాలెండర్ ను టీడీపీ నాయకులతో కలిసి ఆవిష్కరించారు.

## భద్రాద్రి జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా చీకటి కార్తీక్



**భద్రాద్రి కొత్తగూడెం జనవరి 1 (వార్తాప్రభ ప్రతినిధి)** కొత్తగూడెం, ఇటీవల జరిగిన యువజన కాంగ్రెస్ ఎన్నికలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా చీకటి కార్తీక్ గెలుపొందారు. భద్రాద్రి కొత్తగూడెం యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఎన్నికైన సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకంతో తనకు వెన్నుదన్నుగా ఓట్లు వేసి గెలిపించిన యువతకు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు, నాయకులకు, శ్రేయోభిలాషులకు, స్నేహితలకు, హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. జిల్లా యువతకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని తెలిపారు. కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడం కోసం తనవంతు కృషి చేస్తానని తెలిపారు. జిల్లా పరిధిలో ప్రభుత్వ పథకాలు అర్హులందరికీ అందేందుకు ప్రయత్నిస్తామని, ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తానన్నారు. సామాన్యుడి సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని చీకటి కార్తీక్ తెలిపారు.

## చర్చిలో నూతన సంవత్సర వేడుకలు శుభాకాంక్షలు తెలిపిన సిపిఐ నాయకులు



**భద్రాద్రి కొత్తగూడెం జనవరి 1 (వార్తాప్రభ ప్రతినిధి)** సుజాతనగర్ మండలం రాఘవపురం రోడ్డు మార్గంలోని కల్వరి సీయోను ప్రార్థన మందిరములో నూతన సంవత్సర వేడుకలను చర్చి పాస్టర్ పౌల్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా సుజాతనగర్ మండల సిపిఐ నాయకులు చర్చి పాస్టర్ పౌల్ కు ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు అనంతరం సిపిఐ నాయకులు మాట్లాడుతూ నూతన సంవత్సరంలో అందరూ కూడా సుఖ సంతోషాలతో ఉండాలని 2025 సంవత్సరంలో మండల ప్రజలకు యేసుక్రీస్తు దీవెనలు ఉండాలని అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ జిల్లా సమితి సభ్యులు జక్కులు రాములు సిపిఐ పార్టీ జిల్లా సమితి సభ్యులు కోమారి హనుమంతరావు మాజీ ఎంపీటీసీ మూడు గణేష్ సిపిఐ మండల నాయకులు బొడ్డు కేశవరావు కోమరి కృష్ణ తదితరులు పాల్గొన్నారు

## నూతన సంవత్సరంలో ప్రజలందరూ సుఖసంతోషాలతో సుభిక్షంగా ఉండాలి.

**- కూన శ్రీశైలం గౌడ్**



**కుత్బుల్లాపూర్ జనవరి 1 (వార్తాప్రభ) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నూతన సంవత్సరం సందర్భంగా గాజులరామారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ తో నియోజవర్గం ప్రజలు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, ప్రజాప్రతినిధులు, యువజన నాయకులు, సంక్షేమ సంఘాల నాయకులు, అభిమానులు, పలువురు కలిసి నూతన సంవత్సర వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ... ప్రజలు అందరూ కొత్త సంవత్సరంలో సుఖసంతోషాలతో సుభిక్షంగా ఉండాలని వారు ఆకాంక్షించారు... అలాగే ప్రజాపాలనలో రాష్ట్ర ప్రభుత్వ ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు గరీబోళ్ల గడపకు చేరేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## చాయ్ మెలోడీస్ ప్రారంభోత్సవ కార్యక్రమం

**కుత్బుల్లాపూర్ జనవరి 1 (వార్తాప్రభ) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 130 సుభాష్ నగర్ డివిజన్ పరిధి భాగ్యలక్ష్మి కాలనీ లో నూతనంగా ఏర్పాటు చేసిన చాయ్ మెలోడీస్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి బుధవారం ముఖ్య అతిధులు గా 130 సుభాష్ నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి విచ్చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో కాలనీ అధ్యక్షులు సాగర్ రెడ్డి,యాదగిరి యాదవ్,రామ్ రెడ్డి,నర్సింహా చారీ,మహేష్,నానీ,సాయి,వీరా రెడ్డి,నార్లకంటి దుర్గయ్య,నార్లకంటి ప్రతాప్,నల్లనాగుల కృష్ణ,పెద్దింటి సాయిలు,శివ,మహేష్,మూర్తి తదితరులు పాల్గొన్నారు.



## కె.యం. ప్రతాప్ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు



**కుత్బుల్లాపూర్ జనవరి 1 (వార్తాప్రభ) :** నూతన సంవత్సరం సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని వివిధ కాలనీలా, బస్తీలా సంక్షేమ సంఘం అధ్యక్షులు, ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా కాంగ్రెస్ నాయకురాళ్లు, కార్మిక నాయకులు, అభిమానులు బుధవారం రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, కె.యం.ప్రతాప్ ని మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలను తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రతాప్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలను తెలియజేసి. నూతన సంవత్సరంలో ప్రజలందరికీ మంచి జరగాలని భగవంతుని కోరుకున్నాని తెలిపారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో అన్ని వర్గాల ప్రజలకు, అందుబాటులో ఉంటూ, తన వంతు సహాయ సహకారాలను ఎల్లప్పుడూ అందిస్తానన్నారు.

## ముగ్గుల పోటీల వల్ల మహిళల్లో ఉన్న సృజనాత్మకత వెలుగులోకి వస్తుంది

**శేరిలింగంపల్లి,జనవరి 1 (వార్తాప్రభ):** చందానగర్ డివిజన్ పరిధిలో గల దీప్తిశ్రీ నగర్ కాలనీ నందు మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది. సందర్భంగా విజేతలకు బహుమతి ప్రదానం చేసిన. ఈ సందర్భంగా కొమిరిశెట్టి ఫౌండేషన్ అధ్యక్షులు కొమిరిశెట్టి సాయిబాబా మరియు ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ మాట్లాడుతూ పరిశుభ్రత,ఆరోగ్యం, అలంకరణల మేళవింపే ముగ్గులు" అని అన్నారు. " ఈ పోటీల వలన మహిళలలో ఉన్న సృజనాత్మక శక్తి వెలికి రావడానికి అవకాశం ఉంటుంది. పట్టణీకరణ నేపథ్యంలో అపార్టుమెంట్ల సంస్కృతి పెరిగిన తరువాత భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు నానాటికి కనుమరుగవుతున్నాయి. నేటి యువతరం మన ప్రాచీన సంస్కృతి,సంప్రదాయాలు కొనసాగించేందుకై ఈ పోటీలు నిర్వహిస్తున్నాము" అని అన్నారు. " ఈ ముగ్గుల వలన పరిసరాలు పరిశుభ్రతగా ఉంటాయి. గోమయంతో కళ్ళాపి జల్లి బియ్యపు పిండితో ముగ్గులు వేయడం వలన బియ్యపు పిండి తినడానికి చీమలు చేరతాయి. ఆ విధంగా చీమలు క్రిమి కీటకాదులు ఇంటి లోనికి రాకుండా అడ్డుకుంటాయి. ఈ ముగ్గులు వేసే ప్రక్రియలో మహిళలు అనేక శరీర భంగిమలలో పనిచేయవలసి ఉటుంది. ఈ వ్యాయామ ప్రక్రియ వలన మహిళలలో అనేక గర్భకోశ వ్యాధులు రాకుండా ఉండేందుకు అవకాశం ఉందని వైద్యులు తెలిపారు. కావున ప్రతి మహిళ కూడా ప్రత్యేకించి ఈ ధనుర్మాసం మొత్తం నెలరోజులు



అత్యంత ఉత్సాహంగా వేకువ ఝామున లేచి ముగ్గులు వేయడం ప్రారంభిస్తారు" అని అన్నారు. పోటీలలో విజేతల ఎంపికలో తాటిచర్ల వరలక్ష్మి,అనూషా జడ్జీలుగా వ్యవహరించారు. ఈ పోటీలలో 30మంది మహిళలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక మహిళా నాయకురాలు శ్రీమతి అనసూయాదేవి,కృష్ణ కుమారి,డి.వరలక్ష్మి సీ.శారద మరియు ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యురాలు వాణి సాంబశివరావు,కస్తూరి తదితరులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సరం ప్రజలందరికీ మంచి జరగాలి

**- -శాసనసభ్యులు ఆరికపూడి గాంధీ**



**శేరిలింగంపల్లి,జనవరి1 (వార్తాప్రభ):** ఆంగ్ల నూతన సంవత్సరం 2025 సందర్భంగా పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ ని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్,నాయకులు మారబోయిన రాజు యాదవ్,మోహన్ ముదిరాజ్, గంగాధర్,అక్తర్,డి.ఎస్.ఆర్.కె ప్రసాద్,మహమ్మద్ బేగ్ మరియు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పీఏసీ చైర్మన్ గాంధీ మాట్లాడుతూ ప్రజలందరూ గత సంవత్సరాన్ని స్మరించుకుంటూ నూతన సంవత్సరంలోకి అడిగిడుతూ ఈ నూతన సంవత్సరం ఆశలు, ఆశయాలు మరియు విజయాలు చేకూరి,సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని కోరారు. ఈ 2025 ఆంగ్ల నూతనసంవత్సర కాలంలో మీరు నిత్యనూతన ఉత్సహం తో, చిరునవ్వుతో ఉండాలని,మీ జీవితాల్లో కొత్త వెలుగు నింపాలని,మీరు చేయబోయే ప్రతీ కార్యం లో మీకు విజయం సిద్ధించాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తూ ?మీకు? మీ కుటుంబసభ్యులకు 2025 ఆంగ్ల నూతన సంవత్సర శుభాకంక్షాలు తెలియచేస్తున్నాను అని పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ తెలియచేసారు.



## ముఖ్యమంత్రికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే గాంధీ

**శేరిలింగంపల్లి,జనవరి 1 (వార్తాప్రభ):** ఆంగ్ల నూతన సంవత్సరం 2025 సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని జూబ్లీహిల్స్ లోని వారి నివాసంలో కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ తో మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ.

## తపనంత రామగుండం అభివృద్ధి కోసమే!!

- ప్రజా పాలనలో ఏ ఒక్క రైతుకు అన్యాయం జరగదు
- అన్ని వర్గాల ప్రజలకు అర్హతతో కూడిన సంక్షేమ పథకాలు
- 300 కోట్లతో మాంచెస్టర్ ఆఫ్ ఇండియాకు మహర్దశ
- రామగుండంను బొందల గడ్డగా మార్చింది కెసిఆర్, మాజీ ఎమ్మెల్యేలు
- నూతన సంవత్సరం ప్రతి ఒక్కరికి విజయాన్ని అందించాలి
- జరుగుతున్న అభివృద్ధి విమర్శకుల ఆరోపణలకు కౌంటర్
- రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్





**పెద్దపల్లి/ గోదావరిఖని: జనవరి 1 (వార్తాప్రభ ప్రతినిధి)** తపనంత రామగుండం అభివృద్ధి కోసమే అని అన్నారు స్థానిక ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్. ఈ మేరకు బుధవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేసి శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ మాట్లాడారు. నూతన సంవత్సరం సందర్భంగా రామగుండం నియోజకవర్గ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపి నూతన సంవత్సరం ప్రతి ఒక్కరికి విజయాన్ని అందించాలి అని అన్నారు. అనంతరం మాట్లాడుతూ..... ప్రజా పాలనలో ఏ ఒక్క రైతుకు అన్యాయం జరగదు అని తెలిపారు. అన్ని వర్గాల ప్రజలకు అర్హతతో కూడిన సంక్షేమ పథకాలు అందిస్తున్నామని తెలిపారు. రామగుండం నియోజకవర్గ అభివృద్ధిలో సిఎస్ఆర్ నిధులతో అభివృద్ధిలో కార్పొరేట్ కంపెనీలను భాగస్వామ్యం చేస్తున్నామని అన్నారు. మెడికల్ హబ్ గా తీర్చిదిద్దామని తెలిపారు. రామగుండంలో సుమారు 300 కోట్ల రూపాయలతో ప్రధాన రహదారులు, సిసి రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, తాగునీటి సౌకర్యం, లైటింగ్ వ్యవస్థ పారిశుద్ధ్యం మార్గదర్శకంగా నిలిచేలా పనులు చేపట్టినట్లు వివరాలను వెల్లడించారు. రామగుండంను బొందల గడ్డగా మార్చింది కెసిఆర్, మాజీ ఎమ్మెల్యేలు అని ఆరోపించారు. ఒక అబద్ధాన్ని వందసార్లు మాట్లాడితే నిజం కాదని ప్రజలు అసహ్యించుకున్న కూడా అధికారం కోసం తాపత్రయపడుతున్నది గులాబీ పార్టీ అని ఎద్దేవా చేశారు. అనవసరపు ఆరోపణలు మానుకోవాలని హెచ్చరించారు. మీడియా సమావేశంలో రామగుండం కార్పోరేటర్లు మహంకాళి స్వామి, పెద్దెల్లి తేజస్వి ప్రకాష్, కొలిపాక సుజాత, ఎండి ముస్తఫా, బాల రాజ్ కుమార్, నాయకులు దీటి బాలరాజు, తిప్పారపు శ్రీనివాస్, గట్ల రమేష్, బొమ్మక రాజేష్, తిరుపతి, సన్నీ భాయ్, ఉదయ్ రాజ్, తదితరులు పాల్గొన్నారు.

## పటేల్ క్రికెట్ లీగ్ పోటీల పోస్టర్ ను ఆవిష్కరించిన ప్రభుత్వ విప్

**వేములవాడ, జనవరి 1 (వార్తాప్రభ)** మున్నూరు కాపు జర్నలిస్ట్ ఫోరం పటేల్ యూత్ ఫోర్సు ఆధ్వర్యంలో నిర్వహించనున్న పటేల్ క్రికెట్ లీగ్ పోటీల పోస్టర్‌ను ప్రభుత్వ విప్ వేములవాడ నియోజకవర్గ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ బుధవారం ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ, "క్రీడలు యువతలో సానుకూల ఉత్సాహాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయి న్నారు. ఈ టోర్నమెంట్ యువకుల ప్రతిభను వెలికితీయటానికి వేదికగా నిలుస్తుంది అని పేర్కొన్నారు. మున్నూరు కాపు జర్నలిస్టు ఫోరం , పటేల్ యూత్ ఫోర్స్ వ్యవస్థాపక అధ్యక్షులు కొత్త లక్ష్మణ్ పటేల్ మాట్లాడుతూ మాట్లాడుతూ, మున్నూరు కాపు జర్నలిస్టు ఫోరం , పటేల్ యూత్ ఫోర్స్ ఆధ్వర్యంలో ఈ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించబడుతోందన్నారు. ఈ పోటీలు క్రీడాభివృద్ధికి తోడ్పాటుగా, యువతలో ఐక్యతను పెంపొందించడమే లక్ష్యంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

# వార్తా ప్రభ

# హైదరాబాద్

## "మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత"



**అడ్డగూడూరు: జనవరి 1( వార్త ప్రభ)** యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూర్ మండలంలోని లక్ష్మీదేవికాల్వ గ్రామానికి చెందిన బాసాని వీరయ్య ఇటివల మరణించగా బుధవారం ధశదిన కర్మకు వచ్చిన హైదరాబాద్ లో ఉన్నటువంటి బందుమిత్రుల ఆద్వర్యంలో బాసాని వీరయ్య కుటుంబానికి 17 వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఈకార్యక్రమంలో దామెర్ల వీరయ్య,చెరుకు సింహాద్రి, అక్కెనపెల్లి నర్సయ్య ,పొన్నాల నర్సయ్య,అక్కెనపెల్లి నాగరాజు,దామెర్ల అశోక్, దామెర్ల సైదులు, నీలగిరి అంతయ్య ,నీలగిరి శ్రీను ,పొన్నాల భగత్ సింగ్ ,దామెర్ల సతీష్ ,కన్నెబోయిన శ్రీనివాస్, అనంతుల వెంకన్న ,బండి సతీష్ ,అక్కెనపెల్లి సతీష్ ,తదితరులు పాల్గొన్నారు.

## యువజన కాంగ్రెస్ ను క్షేత్రస్థాయిలో బలోపేతం చేయాలి

- రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ఆళ్ళ మురళి
- జిల్లా ఐవైసీ అధ్యక్షులు కార్తీక్ కు ఘన సన్మానం



**భద్రాద్రి కొత్తగూడెం జనవరి 1 (వార్తాప్రభ ప్రతినిధి)** కొత్తగూడెం, యువజన కాంగ్రెస్ విభాగాన్ని జిల్లాలో మరింత పటిష్టంగా చేయాలని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ఆళ్ళ మురళి అన్నారు. జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఎన్నికైన చీకటి కార్తీక్ ను జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో ఆళ్ళ మురళి ఆధ్వర్యంలో పలువురు నాయకులు ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో యువజన విభాగానికి ప్రత్యేక ప్రాధాన్యత ఉంటుందన్నారు. ఇప్పటి చాలా మంది జాతీయ, రాష్ట్రస్థాయి నాయకులు ఒక్కప్పుడూ యువజన కాంగ్రెస్ లో పనిచేసిన వారేనని అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపు ధ్యేయంగా యువజన విభాగం నాయకులు, కార్యకర్తలు కష్టపడి పనిచేయాలని కోరారు. చింతలపూడి రాజశేఖర్ నాగేంద్ర త్రివేది, కేకే శ్రీను, బాలిశెట్టి సుందర్ రాజు, మసూద్, సుందర్ లాల్ కోరి, బాల పాసి, వాణి రెడ్డి, సత్తి రెడ్డి, వెంకటేశ్వర్లు, సాయి, కూరపటి రాజేష్ తదితరులు ఉన్నారు.

## కేటీఆర్ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన కొమిరిశెట్టి సాయి బాబా



**శేరిలింగంపల్లి,జనవరి 1 (వార్తాప్రభ):** ఆంగ్ల నూతన సంవత్సరం సందర్భంగా బుధవారం తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి,బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు సిరిసిల్ల శాసనసభ్యులు కల్వకుంట్ల తారక రామారావు ని తెలంగాణ భవన్ లో మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందించి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేసిన శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు,గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా. కార్యక్రమంలో దార్గుపల్లి నరేష్,శామ్లెట్ శ్రీనివాస్,రమేష్ గౌడ్ తదితరులు ఉన్నారు.

## నూతన సంవత్సరంలో భాగంగా శిల్పారామం లో అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

**శేరిలింగంపల్లి,జనవరి 1 (వార్తాప్రభ):** మాదాపూర్ లోని శిల్పారామం లో ఆంగ్ల నూతన సంవత్సరం సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా నృత్య దర్శకులు కళారత్న కే వి సత్యనారాయణ శిష్యబృందం అమెరికా సంయుక్త రాష్ట్రాలలోని సిన్సినాటి నగరానికి చెందిన చదలవాడ శ్రీల హ్యాంధవి,చదలవాడ శ్రీద వరాలి మరియు లోహిత చలసాని, అక్షర,వర్ష శృతి,శివాత్మిక, జ్యోతి చే కూచిపూడి నృత్య ప్రదర్శన గణపతిని సేవించరాదే, నందకిశోరుడు,సత్య శ్రీకృష్ణ ప్రణయ గాధ,మోహిని భస్మాసుర నృత్య రూపకం అంశాలను ప్రదర్శించారు. మరియు సంధ్య రాజు శిష్య బృందం కూచిపూడి నృత్య లో పుష్పాంజలి,జతిస్వరం, కొలువైతవారంగా సాయి,ఒకపరి కొకపరి,కుంతలరావాలి తిల్లాన అంశాలను శ్రియ,శ్రావణి, ప్రద్యోత,సహిష్ణ,హాసిని,సాయి మొద్రితి లు ప్రదర్శించి మెప్పించారు.



# ఎడిటోరియల్

## వైసీపీ నుంచి వలసలు.. కూటమిలో కుంపట్లు

ఎన్నికల ముందు నుంచి ఒక్కటిగా కలిసి నడుస్తున్న మూడు కూటమి పార్టీల నడుమ వైసీపీ వలస నేతలు కుంపట్లు రాజేస్తున్నట్లు కనిపిస్తోంది. ఇటీవల చోటుచేసుకుంటున్న పరిణామాలు చూస్తుంటే బీజేపీ, జనసేన పార్టీల్లో చేరికలను టీడీపీ నేతలు బాహటంగా వ్యతిరేకిస్తున్నారు. ఎన్నికల ముందు తమను ఇబ్బంది పెట్టిన వారిని కూటమిలోకి ఎలా చేర్చుకుంటారని ప్రశ్నిస్తున్నారు. అయితే వైసీపీ నుంచి వలసలను వద్దని టీడీపీ నేతలు ఎంత గొంతు చీల్చుకున్న మిత్రపక్షాలైన జనసేన, బీజేపీ మాత్రం వలస నేతలకు రెడ్ కార్పెట్ స్వాగతం పలకడమే చర్చనీయాంశమవుతోంది.ఏపీలో రాజకీయం హాట్ హాట్ గా మారుతోంది. అసెంబ్లీ ఎన్నికల ముందు కూటమి కట్టిన టీడీపీ, బీజేపీ, జనసేన మధ్య ఇన్నాళ్లు మంచి సమన్వయమే కనిపించింది. అయితే ఇప్పుడు జనసేన, బీజేపీల్లో నేతల చేరికలు కూటమిలో విభేదాలకు కారణమవుతున్నట్లు చెబుతున్నారు. పాలనలో సమన్వయం చూపుతున్న అధికార పార్టీ నేతలు తమ స్వీయ రాజకీయ అకాంక్షలతో ఎవరికి వారే సొంత నిర్ణయాలు తీసుకుంటున్నారు. దీంతో మూడు పార్టీల్లో ఎవరు చేరినా ముందుగా చర్చించి సమన్వయం కుదిరాకే నిర్ణయం జరగాలనే ఒప్పందానికి తూట్లు పొడిచినట్లు కనిపిస్తోంది. ఇటీవల చోటు చేసుకున్న సంఘటనలు దీనికి ఉదాహరణగా చెబుతున్నారు. ఎన్నికల్లో ఓటమి తర్వాత వైసీపీ నుంచి పెద్ద ఎత్తున వలసలకు నేతలు ప్రయత్నిస్తున్నారు. ప్రధానంగా టీడీపీ కుదరకపోతే జనసేన, బీజేపీల్లో చేరేలా పావులు కదుపుతున్నారు. అయితే ప్రభుత్వం ఏర్పడిన కొత్తలో ఈ చేరికనలు ప్రోత్సహించరాదని కూటమి పార్టీలు నిర్ణయించాయి. ఎవరైనా వస్తామంటే వారి గత చరిత్రపై మూడు పార్టీలు చర్చించి ఏకాభిప్రాయం కుదిరితేనే ఆయా పార్టీలు చేరికలకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వాలని నిర్ణయించాయి. అయితే వైసీపీ రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణ, బీద మస్తాన్ రావు, ఆర్.క్రిష్ణయ్య ఆ పార్టీకి, పదవులకు రాజీనామా చేసి టీడీపీ, బీజేపీలో చేరిన తర్వాత పరిస్థితిలో మార్పు కనిపిస్తోంది. మోపిదేవి, బీద మస్తాన్ రావు టీడీపీలో చేరడాన్ని బీజేపీ కానీ, జనసేన కాని వ్యతిరేకించలేదు. కానీ, వైసీపీ నుంచి జనసేనలో చేరిన మాజీ మంత్రి బాలినేని శ్రీనివాస్ రెడ్డి, కిలారు రోశయ్య, బీజేపీలో చేరిన విశాఖ డెయిరీ చైర్మన్ అడారి ఆనంద్ కుమార్ విషయంలో టీడీపీ అభ్యంతరాలు వ్యక్తం చేస్తోంది. అదేవిధంగా తాజాగా జనసేనలో చేరిన గంజి చిరంజీవి, జయమంగళం వెంకటరమణ విషయంలోనూ టీడీపీ వ్యతిరేకిస్తోంది. వైసీపీ నుంచి వలస వచ్చిన వారిలో బాలినేనితో ఒంగోలు టీడీపీ నేతలు ఇప్పటికీ దూరం పాటిస్తున్నారు. అక్కడి ఎమ్మెల్యే, టీడీపీ నేత దామచర్ల జనార్దన్, బాలినేని రాజకీయంగా ప్రత్యర్థులు. వీరి మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమనే పరిస్థితి ఉండేది. దీంతో ఇప్పటికీ బాలనేనిని కలుపుకుని వెళ్లలేకపోతున్నారు.

## టిడిపి ముస్లిం సోదరుల సారధ్యంలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు



**కనిగిరి జనవరి 1 వార్తా ప్రభ ప్రతినిధి** కనిగిరి నియోజకవర్గం పామూరు పట్టణంలో ముస్లిం మైనారిటీ సోదరుల సారధ్యంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. పామూరు మాజీ సర్పంచ్ కావిటి వెంకటసుబ్బయ్య కు పూలమాలలతో సన్మానించి, దుశ్శాలవతో నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కేక్ కట్ చేసి నూతన సంవత్సర సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పామూరు పట్టణ ఫోర్ మెన్ కమిటీ సభ్యులు షేక్ గౌస్ బాషా, బూత్ ఇన్చార్జులు షేక్ ఫత్తు మస్తాన్, షేక్ సుభహాని, మాచర్ల రహిమాన్, అష్రఫ్ రైస్ ట్రేడర్స్ అధినేత షేక్ చిన్న హాజీ మలన్, ముప్పర్లపాటి బాదుల్లా, షేక్ సింగనపల్లి హాజీ మస్తాన్, రఫీ, షేక్ అబ్దుల్, షేక్ మౌలాలి తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ గణేష్ పై ఉప్పొంగిన అభిమానం

### తోపులాటను క్రమబద్ధీకరణ చేయలేక అల్లాడిపోయిన వై.సి.పి కార్యకర్తలు...



**చెరుకుపల్లి జనవరి 1 (వార్తాప్రభ ప్రతినిధి):–** నూతన "విశ్వావసునామ"సంవత్సరం ఆవిర్భావం సందర్భంగా బుధవారం బాపట్ల జిల్లా రేపల్లె నియోజకవర్గం ఇంచార్జి డాక్టర్ ఈవూరు గణేష్ క్యాంపు కార్యాలయం నందు నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని కేక్ కటింగ్ కార్యక్రమానికి వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, శ్రేయోభిలాషులు, అభిమానులు, కార్యకర్తలకు తోడు యావన్మంది కూడా లెక్కకు మించి భారీగా తరలిరావడంతో ప్రాంగణమంతా కిక్కిరిసి పోయి తోపులాట చోటుచేసుకున్న సమయమందు కార్యకర్తలు చాకచక్యంగా వ్యవహరించి అభిమానంతో వచ్చిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులకు ఎలాంటి అంతరాయాలు వాటిల్లకుండా కార్యకర్తలు ఎప్పటికప్పుడే తగు బాధ్యతాయుతంగా మెదిలి కార్యక్రమానికి విచ్చేసిన వారందరికీ ఎంతో సహనాన్ని వ్యక్తపరిచి సర్ది చెప్పలేక అల్లాడిపోయిన తీరు అభినందనీయం. ఈ వేడుక సందర్భంగా డాక్టర్ ఈవూరు గణేష్ పట్టరాని ఆనందంతో మాట్లాడుతూ ఇంతటి ఉత్సాహాన్ని పార్టీ కుటుంబ సభ్యులు ఎల్లకాలమందు కొనసాగి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి మలి దఫా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి గాపీఠాన్ని అధిరోహించటానికి అఖండ దీక్షతో కంకణం కట్టుకొని సిద్ధంగా ఉండాలని కోరారు.

# బెజవాడ కనకదుర్గమ్మ సన్నిధిలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

**విజయవాడ పశ్చిమ జనవరి 1 :(వార్తా ప్రభ ప్రతినిధి)**శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానము, ఇంద్రకీలాద్రిపై బుధవారం ఇంద్రకీలాద్రికి వచ్చిన సి ఎమ్ చంద్రబాబు నాయుడు కనకదుర్గ అమ్మ వారిని దర్శించుకున్నారు.ఈ సందర్భంగా గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి ఆలయమునకు విచ్చేయగా రాష్ట్ర దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ మరియు కమీషనర్ ఎస్ సత్యనారాయణ,అదనపు కమీషనర్ మరియు ఆలయ కార్యనిర్వాహనాధికారి కె.రామచంద్ర మోహన్ ఆలయ మర్యాదలతో పూర్ణ కుంభ స్వాగతం పలికారు. ముఖ్యమంత్రి వారితో కలసి అమ్మవారిని గౌరవ రాష్ట్ర హోంమంత్రివర్యులు వంగలపూడి అనిత , ఉత్తరాంధ్ర ఇన్చార్జి బుద్దా వెంకన్న , ప్రజా ప్రతినిధులు ఉన్నారు.అనంతరం ముఖ్యమంత్రి అమ్మవారిని దర్శించుకొని పూజలు నిర్వహించారు.అనంతరం వేదపండితులు వీరికి వేదాశీర్వచనం చేయగా, దేవాదాయ శాఖ కమీషనర్ , ఆలయ ఈవో అమ్మవారి శేషవస్త్రం, ప్రసాదములు మరియు చిత్రపటం అందజేశారు. అనంతరం సిఎం చంద్రబాబు నాయుడు మాట్లాడుతూజిరాష్ట్ర ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ప్రజల దర్శనంతో పాటు ఇంద్రకీలాద్రి అమ్మవారిని దర్శించుకున్నాను...రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని కోరుకున్నాను...అమ్మ దయతో సంక్షేమం



అభివృద్ధి రెండు కళ్ళుగా మా పాలన సాగుతోంది...ఈ సంవత్సరం రెండు తెలుగు రాష్ట్రాలకు మంచి జరగాలి..తెలుగు ప్రజలు ఎక్కడ వున్నా సంతోషంగా ఉండాలని ఆఖంక్షిస్తున్న.. అన్నివిధాల శుభం కలుగుతుంది...బంగారు భవిష్యత్తు తో రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని ఆయన అన్నారు.

# ప్రజలు మూఢ నమ్మకాలకు దూరంగా ఉండాలి

### – డాక్టర్ సీతారామారావు

**ఇబ్రహీంపట్నం, జనవరి 1 (వార్తా ప్రభ ప్రతినిధి):–** ప్రజలు మూఢ నమ్మకాలకు దూరంగా ఉండాలని డాక్టర్ మోహన రావు మెమోరియల్ ట్రస్ట్ హాస్పిటల్ సర్జన్ డాక్టర్ మామిడి సీతారామారావు అన్నారు. కొండపల్లి పట్టణ జన విజ్ఞాన వేదిక వార్షిక సమావేశం స్థానిక క్రాంతి హై స్కూల్ లో బుధవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ప్రశ్నించడం నేర్చుకోవాలని సూచించారు. విద్యార్థులు ప్రణాళికాబద్ధంగా చదవాలన్నారు. శాస్త్రవేత్తల జీవితాలను, వారి అనుభవాలను విశ్లేషించాలన్నారు. జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షుడు వి.మురళీమోహన్ మాట్లాడుతూ సామాన్య ప్రజల్లో శాస్త్ర విజ్ఞానాన్ని ప్రచారం చేయడం, శాస్త్రీయ దృక్పథం పెంపొందించేందుకు జనవిజ్ఞాన వేదిక కృషి చేస్తుందన్నారు. సమావేశానికి అధ్యక్షత వహించిన జనవిజ్ఞాన వేదిక జిల్లా ఉపాధ్యక్షుడు పి.కామేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థుల్లో శాస్త్రీయ అవగాహన పెరగడానికి ప్రతిఏటా చెకుముకి సైన్సు సంబరాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జనవిజ్ఞాన




వేదిక కొండపల్లి ప్రధాన కార్యదర్శి ఎస్.కె.సర్దార్ సాహెబ్ కార్యక్రమాల నివేదికను ప్రవేశపెట్టారు. గత ఏడాది జనవరి నుంచి డిసెంబర్ వరకు నిర్వహించిన వివిధ కార్యక్రమాల వివరాలను సోదాహరణంగా వివరించారు. సమావేశంలో మాజీ సర్పంచ్ వెనిగళ్ల అమ్మాజీ, జేవీవీ అధ్యక్షుడు ఎస్.నాగరాజు, ఉపాధ్యక్షుడు ఎస్.డి.మస్తాన్ వలీ, మురళీ, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# విచారణకు హాజరైన మాజీ మంత్రి సతీమణి పేర్ని జయసుధ

### ఆమెకు మద్దతు గా నిలబడిన వైసిపి కార్పొరేటర్లు




**మచిలిపట్నం జనవరి 1 (వార్తాప్రభ ప్రతినిధి)**కృష్ణాజిల్లా మచిలీపట్నంలో సంచలనం రేకెత్తించిన రేషన్ బియ్యం మాయం కేసులో మాజీ మంత్రి పేర్ని వెంకట్రామయ్య నాని సతీమణి పేర్ని జయసుధ న్యాయస్థానం ముందస్తు బెయిల్ మంజూరు చేసిన అనంతరం రూరల్ పోలీస్ స్టేషన్ కు విచారణ నిమిత్తం బుధవారం హాజరయ్యారు. ఈ రేషన్ బియ్యం కేసులో ఎ1 గా నేరం ఆరోపిస్తున్న ముద్దాయి గా పేర్ని జయసుధ, ఎ2 మానస తేజ, ఎ 3 మంగరావు, ఎ 4 ఆంజనేయులు, ఎ 5 కృష్ణాజిల్లా సివిల్ సప్లై అసిస్టెంట్ మేనేజరు కోటిరెడ్డి, ఏ 6 గా మాజీ మంత్రి వైఎస్ఆర్సిపి పార్టీ జిల్లా అధ్యక్షులు పేర్ని వెంకట్రామయ్య (నాని) ఉన్నారు. ఇప్పటికే ఎ2 మానస తేజ ను మిగతా ఏ 3 ఏ 4 ఏ5 కోటీ రెడ్డి వరకు రిమాండ్ విధించారు న్యాయస్థానం. ఏ1 గా పేర్ని జయసుధ కి మచిలీపట్నం తొమ్మిదో అదనపు జిల్లా, సెషన్స్ జడ్జి ముందస్తు బెయిల్ మంజూరు చేశారు.... ఏ 6 పేర్ని వెంకట్రామయ్య (నాని) ఇప్పటికే హైకోర్టును ఆశ్రయించారు. పేర్ని నాని పై పోలీసులు వేసిన చార్జ్ షీట్లు కేసు లో హైకోర్టులో వాదనలు జరుగుతున్నాయి.ఈ కేసులో కీలకంగా మారిన ఎ1 పేర్ని జయసుధ ఎప్పటినుండో విచారణకు హాజరు అవ్వాలని ఇప్పటికే రెండుసార్లు నోటీసులు జారీ చేశారు. రెండోసారి జారీ చేసిన నోటీసులు అందుకున్న (ఇంటి గేటు కి పోలీసులు అంటించారు) పేర్ని మచిలీపట్నం రూరల్ పోలీస్ స్టేషన్ కి విచారణకు తన లాయర్లతో కలిసి హాజరయ్యారు.మచిలీపట్నం రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ ఓ గా వ్యవహరిస్తున్న ఏసుబాబు మాజీ మంత్రి పేర్ని నాని సతీమణి జయసుధను మూడు గంటల పైగా విచారణ చేశారు. ఈ విచారణలో క్లిష్టమైన ప్రశ్నలు వేయడంతో జయసుధ తరపడ్డారని సమాచారం. పేర్ని జయసుధ తో పాటుగా మచిలీపట్నం నగరపాలక సంస్థ మేయర్, డిప్యూటీ మేయర్, కార్పొరేటర్లు, వైఎస్ఆర్సిపి కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# మానవత్వమే అన్ని మతాల సారాంశం

### - సూఫీ మత గురువు అల్తాఫ్ బాబా
### - షా బుఖారి బాబా నిత్య అన్నదాన లంగర్ లో అయ్యప్ప దీక్షాధారులకు సద్ది ఏర్పాటు

**ఇబ్రహీంపట్నం, జనవరి 1 (వార్తా ప్రభ ప్రతినిధి):–** మానవత్వమే అన్ని మతాల సారాంశమని, ఏ మతమైనా సోదర భావంతో మెలగాలని చెబుతుందని సూఫీ మత గురువు అల్తాఫ్ బాబా అన్నారు. కొండపల్లి హజరత్ సయ్యద్ షా బుఖారి బాబా నిత్య అన్నదాన లంగర్ ఖానాలో బుధవారం అయ్యప్ప దీక్షాధారులకు సద్ది (భోజనం) ఏర్పాటు చేశారు. ముందుగా గురు స్వాములు చంద్రశేఖర్ స్వామి, శ్రీనివాస రావు స్వామి ఆధ్వర్యంలో స్వాములందరూ షా బుఖారి దర్గాలో చాదర్ మరియు పూలు సమర్పించి ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం సద్ది స్వీకరించారు. ఈ సందర్భంగా అల్తాఫ్ బాబా మాట్లాడుతూ అన్ని మతాల సారాంశం సాటివారిని సోదర భావంతో చూడటం అని, హజరత్ సయ్యద్ షా బుఖారి నిత్యాన్నదాన లంగర్ ఖానా ద్వారా ప్రతిరోజు వందల మంది భోజనం చేస్తున్నారని తెలిపారు. అయ్యప్ప స్వాములకు ముస్లింలకు ఆత్మీయ అనుబంధం ఉందని, శబరిమల యాత్ర ప్రారంభానికి ముందు ఓవర్ స్వామి దర్శనం చేసి యాత్ర ప్రారంభిస్తారన్నారు. కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుంచి అయ్యప్ప





స్వామి భక్తులు పాల్గొన్నారు.

# వర్ల విశ్వనాథ్ చారిటబుల్ ట్రస్ట్ క్యాలెండరు డైరీ ఆవిష్కరణ



**కలువాయి జనవరి 1 (వార్తాప్రభ)** శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా కలువాయి మండలంలోని వర్ల విశ్వనాథ్ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ వర్ల కొండయ్య ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ క్యాలెండరు మరియు డైరీ ఆవిష్కరించారు. అనంతరం అక్కడికి వచ్చినటువంటి కుటుంబ సభ్యులు ట్రస్ట్ సభ్యులు తో కలసి కేక్ ను కట్ చేసి ఆనందోత్సాహాల మధ్య అందరూ కలిసి కేకును పంచుకొని ఒకరికొకరు శుభాకాంక్షలు తెలియజేసు కున్నారు.ఈ సందర్భంగా ట్రస్ట్ ఫౌండర్ అయినటువంటి వర్ల కొండయ్య మాట్లాడుతూ వర్ల విశ్వనాథ్ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ తరపున ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసి అందరూ ఆనందంగా ఈ పండుగను జరుపుకొని అందరూ హాయిగా ఉండాలని వారు కోరుకుంటు న్నామన్నారు.మా ట్రస్ట్ తరపున అవసరమైన అన్ని రకాల సేవా కార్యక్రమాలు చేస్తూ ఉంటామని ఎవరికైనా అవసరమైతే మా ట్రస్టు సభ్యులను సంప్రదిస్తే మా వల్ల అయినటువంటి సహాయ సహకారాలు అందిస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# మంత్రి నాదెండ్లకు నూతన సంవత్సర శుభాకాంక్షల వెల్లువ

- విజయవాడ గుంటూరు నగరాలకు దీటుగా తెనాలి నియోజవర్గం అభివృద్ధి
- పారదర్శకంగా కూటమి ప్రభుత్వ ఆధ్వర్యంలో సంక్షేమ పథకాల అమలు





**విజయవాడ పశ్చిమ జనవరి 1 :(వార్తా ప్రభ ప్రతినిధి)**కొత్త సంవత్సరం రోజున తెనాలి క్యాంపు కార్యాలయంలో ఆహార, పౌరసరఫరాల మరియు వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ను గుంటూరు జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మీ, గుంటూరు జిల్లా ఎస్పీ సతీష్ కుమార్, జాయింట్ కలెక్టర్ ఏ.భార్గవ్ తేజ, తెనాలి సబ్ కలెక్టర్ సంజన సింహ, పౌర సరఫరా శాఖ అధికారులు, ప్రజా ప్రతినిధులు, జనసేన కార్యకర్తలు, ప్రజలు కలిసారు. ఈ సందర్భంగా వారు పూల మొక్కలు, పుష్పగుచ్ఛాలు అందజేసి మంత్రి కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి అందరి శుభాకాంక్షలను స్వీకరించి, కొత్త సంవత్సరం అందరికీ శాంతి, సుఖ సంతోషాలను తీసుకురావాలని ఆకాంక్షించారు. ప్రజలతో కలిసి మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లేందుకు సన్నద్ధంగా ఉన్నామన్నారు.

# హైందవ శంఖారావం జయప్రదం చేయండి

### సమరసత సేవా ఫౌండేషన్ జిల్లా దేవాలయాల ప్రముఖ్ పొన్నపల్లి సత్యనారాయణ పిలుపు

**విజయవాడ పశ్చిమ జనవరి 1 :(వార్తా ప్రభ ప్రతినిధి)** హైందవ శంఖారావం విజయవంతం చేయండని చెరుకుపల్లి మండలం గుళ్లపల్లి గ్రామానికి చెందిన సమరసత సేవా ఫౌండేషన్ బాపట్ల జిల్లా దేవాలయాల ప్రముఖ్ పొన్నపల్లి సత్యనారాయణ పిలుపునిచ్చారు .ఆలయాల్లో హిందువులకే ఉద్యోగాలు కేటాయించాలని, ఆలయాలపై అన్యమతస్తుదాడులను అడ్డుకోవాలని ఇందుకు హిందువులంతా ఐక్యంగా ముందుకునడవాలని సమరసత సేవా ఫౌండేషన్ జిల్లా దేవాలయాల ప్రముఖ్ పొన్నపల్లి సత్యనారాయణ ఈ సందర్భంగాఅన్నారు. ఈనెల 5న విజయవాడలో నిర్వహించనున్న హైందవ శంఖారావాన్ని విజయవంతంచేయాలని కోరుతూ కనగాలలో నేతలతో ఆయన బైక్ ర్యాలీ నిర్వహించారు. ప్రతిహిందువు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ మద్దతుతెలపాలని ఆయన కోరారు.

# ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన బైరెడ్డి



**కనిగిరి జనవరి 1 వార్తా ప్రభ ప్రతినిధి** కనిగిరి నియోజకవర్గం కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డికి పామూరు సింగిల్ విండో మాజీ అధ్యక్షులు బైరెడ్డి జయరామిరెడ్డి కనిగిరిలోని అమరావతి గ్రౌండ్స్ లో బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం తో నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కనిగిరి ప్రాంతాన్ని అభివృద్ధితో పరుగులు పెట్టిస్తున్న డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఈ నూతన సంవత్సరంలో ఇంకా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలతో ప్రజల మన్ననలు పొందాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని, ఇప్పటికే అభివృద్ధికి మారుపేరుగా డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి పేరు మారు మ్రోగుతుందని, ఆరు నెలల కాలంలో కనిగిరి ప్రాంత అభివృద్ధికి ఎన్నో నిధులు, కనిగిరి ప్రభుత్వ వైద్యశాలను ప్రకాశం జిల్లాలోనే కార్పొరేట్ వైద్యశాలగా తయారు చేసిన ఘనత డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి కి దక్కుతుందని బైరెడ్డి జయరామిరెడ్డి కొనియాడారు. ఈ కార్యక్రమంలో తుమ్మ కొండారెడ్డి, గాజులపల్లి వెంకటేశ్వర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పేదరిక నిర్మూలనకు కృషి అందరి బాధ్యత

# విజయ భేరి కన్స్ట్రక్షన్ అధినేత రౌతు లీలాధర కుమార్

### క్రీస్తు సంఘం ఆధ్వర్యంలో అనాధ పిల్లలకు వస్త్రాలు ఆర్థిక సాయం అందజేత



**ఇబ్రహీంపట్నం జనవరి 01(వార్తా ప్రభ ప్రతినిధి ):–** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశయ సాధన మేరకు ప్రతి ఒక్కరు పేదరిక నిర్మూలనకు కృషి చేయాలని విజయ బేరి కన్స్ట్రక్షన్ అధినేత రౌతు లీలాధర్ కుమార్ పేర్కొన్నారు. ఇబ్రహీంపట్నం ప్రసాద్ నగర్ క్రీస్తు సంఘం ఆధ్వర్యంలో బుధవారం 309 మంది వితంతువులకు, 41 మంది అనాధ పిల్లలకు నూతన వస్త్రాలు ఆర్థిక సాయం అందజేశారు. నల్లమోతు విజయ రావు (చంటి) అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ప్రజలందరూ తమ వంతు బాధ్యతగా పేదలందరికీ అండగా నిలవాలని కోరారు.నూతన సంవత్సర వేడుక రోజున పేదలకు క్రీస్తు సంఘం పంపిణీ చేయటం అభినందనీయం అన్నారు. కార్యక్రమంలో జి సత్యనారాయణ ఎం రాఘవ సిహెచ్ కృష్ణ ఎం నాగరాజు, ఎన్ ప్రసాద్, నల్లమోతు సువర్ణ ప్రసాద్, ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి చంద్రబాబు చేతులమీదుగా రెవెన్యూ, కొఆపరేటివ్, ఆర్టీసీ, రిటైర్డ్, హెడ్మాస్టర్ల సంఘాల డైరీలు విడుదల

### 12వ పీఆర్సీ కమిషనర్ ని వెంటనే నియమించాలని గౌ ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేసిన ఏపీ జేఏసీ అమరావతి





**విజయవాడ: జనవరి 1 (వార్తాప్రభ ప్రతినిధి)** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని ఆయన నివాసంలో ఏపిజేఏసి అమరావతి రాష్ట్రకమిటి, అనుబంధ సంఘాల నాయకులతో కలసి ముఖ్యమంత్రికి నూతనసంవత్సర శుభాకాంక్షలు తెలిపారుఈ సందర్భంగా, నాలుగు సంవత్సరాల తర్వాత ముఖ్యమంత్రి చేతులు మీదగా ఏపిజెఏసి అమరావతి క్యాలండర్, ఏపీ రెవిన్యూ సర్వీసెస్ అసోషియేషన్, ఏపిపిటిడి(ఆర్టీసి)ఎంప్లాయీస్ యూనియన్ , ఏపి కో- ఆపరేటివ్ సర్వీసెస్ అసోషియేషన్ , ఏపీ స్టేట్ గవర్నమెంట్ రిటైర్డు ఎంప్లాయీస్ అసోషియేన్ , ఏపి హెడ్ మాష్టర్సు అసోషియేషన్ (5 ప్రధాన ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, విశ్రాంత ఉద్యోగులు) లకు సంబందించిన డైరీలను క్యాలండర్లను ఆవిష్కారించారు. ఈ సందర్భంగా ఏపీ జేఏసీ అమరావతి చైర్మన్ బొప్పరాజు ముఖ్యమంత్రితో మాట్లాడుతూ 11వ పీఆర్సీ లో తీవ్రంగా నష్టపోయిన ఉద్యోగులకు, ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న 12వ పీఆర్సీ కమిషనర్ ను వీలైనంత త్వరగా నియమించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపి రెవిన్యూసర్వీసెస్ అసోషియేషన్, ఏపిజేఏసి అమరావతి చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు, ఏపిపిటిడి (ఆర్టీసి)ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్రఅధ్యక్షులు, ఏపిజేఏసి అమరావతి సెక్రటరీ జెనరల్ అలాగే టి.వి.ఫణి పేర్రాజు, ఏపి కో-ఆపరేటివ్ సర్వీస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు,జెఏసి అసోషియేట్ చైర్మన్, కె.సంగీత రావు ఏపి పిఆర్ ఇంజనీర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు, జేఏసి కోశాధికారి, ఏపీ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామిశెట్టి వెంకట రాజేష్, పి.వి.రమణఏపి హెడ్ మాస్టర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు, జనకుల శ్రీనివాసరావు ఏ.పి.పోలీసు అధికారుల సంఘం రాష్ట్రఅధ్యక్షులు,అలాగేఏపి రాష్ట్ర ప్రభుత్వం రిటైర్డ్ ఎంప్లాయీస్ అసోసియేషన్ ఆర్గనైజింగు కార్యదర్శి, కోశాధికారి వి.వి.మురళీకృష్ణ నాయుడు, పి.నాగ రాజు,ఏపి డ్రైవర్సు అసోషియేషన్ రాష్ట్ర అధ్యక్షులుఎస్. శ్రీనివాసరావు, వి.అరలయ్యడా.టి.జయ ప్రకాష్, ఎ.కుమార్, జి.జ్యోతి కోన ఆంజనేయ ప్రసాద్ డా.డి.జయధీర్ ఎస్ మల్లేశ్వరరావు, బి.కిషోర్ కుమార్, పారే లక్ష్మి, పొన్నూరు విజయలక్ష్మి, డాక్టర్ సాయి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా రెడ్‌క్రాస్ ఛైర్మన్‌గా జాస్తి సత్యనారాయణ చౌదరి

### నూతన కమిటీకి రెడ్‌క్రాస్ అధ్యక్షులు, కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అభినందనలు




**విజయవాడ, జనవరి 1 (వార్తాప్రభ ప్రతినిధి)**ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఎన్‌టీఆర్ జిల్లా శాఖ ఛైర్మన్‌గా జాస్తి సత్యనారాయణ చౌదరి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు శాఖ కార్యాలయం బుధవారం ఓ ప్రకటనలో వెల్లడించింది. డిసెంబర్ 31వ తేదీన రెడ్‌క్రాస్ అధ్యక్షులు, జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అధ్యక్షతన కలెక్టరేట్‌లో జరిగిన సర్వసభ్య సమావేశంలో%వ% జిల్లా రెడ్‌క్రాస్ మేనేజింగ్ కమిటీకి పదిమంది సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకొన్నట్లు తెలిపింది. జాస్తి సత్యనారాయణ చౌదరి, డా. వి.నారాయణరావు, కొల్లి నాగేశ్వరరావు, పి.సాయిబాబా, అట్లూరి సుమబిందు, మన్యం వెంకట జగన్నాథ్, డా. ఇళ్ల రవి, బి. అనిల్ కుమార్, డా. బి.శివహరి ప్రసాద్, శీతల్ జైన్‌లు నూతన సభ్యులుగా ఎన్నికకాగా.. బుధవారం రెడ్‌క్రాస్ కార్యాలయంలో సమావేశమై జాస్తి సత్యనారాయణ చౌదరిని ఛైర్మన్‌గా, డా. వి.నారాయణరావును వైస్ ఛైర్మన్‌గా, డా. ఇళ్ల రవిని ట్రెజరర్‌గా ఏకగ్రీవంగా ఎన్నుకొన్నట్లు తెలిపింది. కొత్తగా ఎన్నికైన సభ్యులకు రెడ్‌క్రాస్ అధ్యక్షులు, కలెక్టర్ లక్ష్మీశ అభినందనలు తెలిపారు.

## వెంకన్న దేవస్థానం ఉచిత అన్నదాన కార్యక్రమంలో భక్తులకు సరిపడ అన్నం నిల్

### కనబడని పప్పు కూర



**జగ్గయ్యపేట జనవరి 1 (వార్తప్రభ)**మండలం తిరుమలగిరి వెంకన్న దేవస్థానం ఉచిత అన్నదాన కార్యక్రమంలో భక్తులకు సరిపడ అన్నం నిల్.అసలే నూతన సంవత్సరం ఒక్కటవ తేదీ.ఆంధ్ర, తెలంగాణ రాష్ట్ర సరిహద్దు ప్రాంత భక్తులు స్వామి వారిని దర్శించుకుని,సంవత్సరం పాటు వారిని స్వామి వారు ఆశీర్వదించమని భక్తులు వందల సంఖ్యలో స్వామి వారిని దర్శించుకున్నారు. మధ్యాహ్నం సమయంలో దేవస్థానం వారు భక్తుల విరాళాలతో నిర్వహించే ఉచిత అన్నదానాని భక్తులకు అందిస్తారు.ఈ రోజు మాత్రం భక్తులు పెరగడంతో వచ్చిన చాలా మంది భక్తులు ఉచిత అన్నదానాని స్వీకరించకుండానే వెనుదిరిగారు.ఇదేకాకుండా ప్రతి రోజు వండే పప్పు కూర మాత్రం కనబడలేదని భక్తులు ఆవేదన వ్యక్తంచేశారు. ఇప్పటికైన దేవస్థానం వారు స్వామి వారిని దర్శించుకుంటాని విచ్చేసే భక్తులకు అందరికి అన్నదానాని లేదు అనకుండా అందించాలని స్వామి వారి భక్తులు వెంకన్న స్వామిని వేడుకుంటున్నారు.

## లింగాలపాడు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నుండి 12 కుటుంబాలు జనసేన పార్టీలో చేరిక

**జగ్గయ్యపేట జనవరి 1 (వార్త ప్రభ)**పట్టణం ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను స్వగృహం నందు నూతన సంవత్సరం సందర్భంగా నందిగామ మండలం లింగాలపాడుకు చెందిన మందలపు పేద్దనరసింహారావు, బండి పుల్లయ్య, మందలపు చిన నరసింహారావు, బండి వెంకటరావు, మందలపు వెంకయ్య, ముత్యం వెంకటేశ్వరరావు, ఆవుల లక్ష్మయ్య, ఆవుల రాముడు, కనిశెట్టి నాగశేషు, ముత్యం గోపి , బండి కృష్ణమోహన్, ముత్యం తిరిష్(కిట్టయ్య) వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వీడి నందిగామ జనసేన సమన్వయకర్త తంబాలపల్లి రమాదేవి మరియు ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను సమక్షంలో జనసేన పార్టీ లో చేరారు. ఈ సందర్భంగా వారికి ఉదయభాను జనసేన పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు.




## మైలవరం ఎమ్మెల్యే వసంతకు శుభాకాంక్షలు వెల్లువ



**ఇబ్రహీంపట్నం, జనవరి 1 (వార్తా ప్రభ ప్రతినిధి):-** మైలవరం శాసనసభ్యుడు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ కు నియోజకవర్గంలోని ఎన్డీయే కూటమి నాయకులు బుధవారం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గంలోని వివిధ గ్రామాల నుంచి నాయకులు ఎమ్మెల్యే స్వగ్రామమైన ఐతవరానికి బుధవారం భారీగా తరలి వెళ్లారు. స్వయంగా కలిసి శుభాకాంక్షలు తెలిపి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఎమ్మెల్యే అందరినీ స్వాగతించి పేరుపేరునా ఆప్యాయంగా పలకరించారు. సామాజిక మాధ్యమాల్లోనూ శుభాకాంక్షల వెల్లువ కనిపించింది. 2025లో అందరూ సంతోషంగా, ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు. కూటమి ప్రభుత్వంలో సీఎం చంద్రబాబు పాలనలో అందరికీ మంచి జరుగుతుందని, రాష్ట్ర తిరిగి సర్వతోముఖాభివృద్ధి చెందుతుందన్నారు. మైలవరం నియోజకవర్గ పరిధిలోని విజయవాడ రూరల్, ఇబ్రహీంపట్నం, కొండపల్లి, జి.కొండూరు, మైలవరం, రెడ్డిగూడెం మండలాల నుంచి నాయకులు భారీగా తరలివెళ్లారు.నూతన సంవత్సరం సందర్భంగా మైలవరం నియోజకవర్గ శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు ఇబ్రహీంపట్నం మండల బిజెపి అధ్యక్షుడు పయ్యావుల రాము మరియు బిజెపి మహిళా మోర్చా నాయకురాలు మరియు వార్డు సభ్యురాలు పయ్యావుల జయలక్ష్మి.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత ఇచ్చిన పిలుపుమేరకు బొకేలు శాలువాలు కాకుండా ఎగ్జామ్ రైటింగ్ ప్యాడ్ ఆయనకు బహూకరించారు

# బీసీ మహాసభ పోస్టర్ విడుదల చేసిన బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత

**● కామారెడ్డి డిక్లరేషన్, స్థానిక సంస్థల్లో 42% బీసీ కులాలకు రిజర్వేషన్ల అమలుకై ఈ నెల 3న ఇందిరా పార్కు వద్ద భారీ సభ ● మద్ధతు ప్రకటించిన సర్పంచ్ ల సంఘం జేఏసీ, తెలంగాణ విద్యార్థి జేఏసీ ● జిల్లాల నుంచి భారీ స్పందన**



**హైదరాబాద్ : జనవరి 1 (వార్తాప్రభ ప్రతినిధి)** బీసీలకు కామారెడ్డి డిక్లరేషన్ పేరిట కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు కోసం ప్రభుత్వంపై ఒత్తడితేవడానికి తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో నిర్వహించనున్న బీసీ మహాసభ పోస్టర్ ను ఆ సంస్థ అధ్యక్షురాలు, బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత బుధవారం నాడు విడుదల చేశారు. కామారెడ్డి డిక్లరేషన్ అమలుతో పాటు స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేయాలన్న డిమాండ్ తో సావిత్రీ బాయి పూలే జయంతిని పురస్కరించుకొని ఈ నెల 3వ తేదీన ఇందిరా పార్కు వద్ద బీసీ మహాసభ పేరిట తెలంగాణ జాగృతి సంస్థ భారీ సభను తలపెట్టనుంది. ఈ బీసీ మహాసభకు తెలంగాణ రాష్ట్ర సర్పంచ్ ల సంఘం జాయింట్ యాక్షన్ కమిటీ, తెలంగాణ విద్యార్థి జేఏసీతో పాటు మరిన్ని ప్రజా సంఘాలు, కుల సంఘాలు మద్దతు ప్రకటించాయి.బీసీల కోసం పోరాటం చేస్తున్న ఎమ్మెల్సీ కవితకు తాము వెన్నుదన్నుగా నిలుస్తామని ఆ సర్పంచ్ ల సంఘం జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు సుర్వి యాదయ్య గౌడ్ ప్రకటన చేశారు. తాము పెద్ద సంఖ్యలో మహాసభకు హాజరవుతాయని, తమ హక్కులను సాధిస్తామని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ.... కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు తీరని అన్యాయం చేస్తున్నదని మండిపడ్డారు. ముఖ్యంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు రిజర్వేషన్ల పెంపుపై ప్రభుత్వం కాలయాపన చేసే ప్రయత్నం చేస్తున్నదని విమర్శించారు. అధికారంలోకి వచ్చి ఏడాది గడిచినా కూడా బీసీలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని సీఎం రేవంత్ రెడ్డి అమలు చేయలేదని చెప్పారు. కాబట్టి కామారెడ్డి డిక్లరేషన్ అమలు చేయడం, రిజర్వేషన్ల పెంపు ప్రధాన డిమాండ్లుగా తాము మహాసభను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ బీసీ మహాసభలో పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఎమ్మెల్సీ కవిత పిలుపునిచ్చారు. ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజీ ముందు బీసీ మహాసభ పోస్టర్లను తెలంగాణ విద్యార్థి జేఏసీ ప్రదర్శించింది. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ... కామారెడ్డి డిక్లరేషన్, స్థానిక సంస్థల్లో బీసీలకు రిజర్వేషన్ల పెంపునకు ఎమ్మెల్సీ కవిత చేస్తున్న కృషికి తాము మద్దతు ప్రకటిస్తున్నామని, విద్యార్థి లోకమంతా ఎమ్మెల్సీ కవిత చేపడుతున్న కార్యక్రమల్లో పాల్గొంటామని ప్రకటించారు. కవిత గారి నివాసంలో జరిగిన పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో బీసీ సంఘాల నాయకులు బొల్లా శివశంకర్, పెంట రాజేష్, సుంకోజు కృష్ణమాచారి, ఆలకుంట్ల హరి, కుమారస్వామి, విజేందర్ సాగర్, రాచమల్ల బాలకృష్ణ, కోళ్ల శ్రీనివాస్, సాల్వా చారి, మురళి, నిమ్మల వీరన్న, లింగం, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## బెనిఫిట్ షోలను రద్దు చేసినందుకు అభినందనలు

### ప్రగతిశీల సాంస్కృతిక ఉద్యమకారులు, సామాజిక, సాహితీరంగాలలో మేధావుల ప్రకటన

**అమరావతి: జనవరి 1 (వార్తాప్రభ ప్రతినిధి)**కొత్త సినిమాల బెనిఫిట్ షోలను రద్దు చేసిన తెలంగాణ ప్రభుత్వానికి వివిధ ప్రగతిశీల సాంస్కృతిక ఉద్యమ కారులు, సామాజిక, సాహితీ రంగాలలో పలువురు మేధావులు అభినందనలు తెలిపారు. ఇటీవల కాలంలో కొత్త సినిమాలు విడుదల సందర్భంగా నిర్మాతలు బెనిఫిట్ షోల ద్వారా ప్రజల నుంచి డబ్బుని విచ్చల విడిగా కొల్లగొడుతున్నారని బుధవారం వారు ఒక ప్రకటనలో ధ్వజమెత్తారు. ఈ అడ్డగోలు దోపిడీకి అడ్డు కట్ట వేసిన తెలంగా ణ ప్రభుత్వం తీసుకున్న సాహసోపేత మైనచర్య ఎంతైనా హర్షించ దగిందని పేర్కొన్నారు. ఒకనాడు సినిమా హాల్ బైట, అసలు రేటు కంటే ఎక్కువ ధరకు టికెట్లు అమ్మే వాళ్లను బ్లాక్ టికెట్లు అమ్మిన నేరం కింద పోలీసులు అరెస్టు చేసే వాళ్లు, నేడు నిర్మాతలు పబ్లిక్ గా, ఏ అదురు..బెదురూ లేకుండా దర్జాగా చాలా ఎక్కువ రేట్లకు బ్లాక్ టికెట్స్ అమ్ముకోవడానికి, ప్రభుత్వాలు అనుమతులివ్వటం ఎంత మాత్రం సమర్ధనీయం కాదన్నారు. ఎవరైనా ఉదార స్వభావులైన నిర్మాతలు బెనిఫిట్ షోల ద్వారా వచ్చే సొమ్మును, ప్రజల అవసరాల కోసం వినియోగించ దానికి పూనుకుంటే, అటువంటి ప్రజా ప్రయోజన కార్యా న్ని ఎవరూ ఆక్షేపించరన్నారు. అటువంటి సేవా కార్యక్రమాన్ని తాము కూడా సమర్ధిస్తామని తెలిపారు. సినిమా అనేది ప్రజల ఆలోచనలను మంచి వైపు గానీ, చెడు వైపు గానీ మళ్లించే ఒక శక్తి వంతమైన ఆయుధమని, ఆ శక్తి వంతమైన ఆయుధం ఈనాడు ప్రజలను, ముఖ్యంగా యువతను చెడు వైపు మళ్ళేలా చేయటం చాలా అవాంఛనీయమని పేర్కొన్నారు. నేడు నూటికో కోటికో ఒకటి అర తప్పు, మిగిలిన అన్ని సినిమాలు సమాజం పట్ల ఏ మాత్రం బాధ్యత లేకుండా, మితి మీరిన స్వార్ధమే పరమావధిగా రావటం ఎంతైనా శోచనీయమన్నారు. ఒకనాడు సినీ నిర్మాతలు, దర్శకులు, హీరోలు సినిమాను కేవలం లాభాలను ఆర్జించే వ్యాపార వస్తువుగా చూడలేదని, కుటుంబ సంబంధాలు,అనుబంధాలు - ఆత్మీయతలు, నైతిక విలువలు, అహింస, క్షమ, దయ, మానసిక పరివర్తన, పరోపకారం, మానవీయ భావనలు, దేశభక్తి, సంఘ సమైక్యత, మత సామరస్యం.. వంటి అనేక గొప్పవిషయాలను ప్రతిభావంతంగా సినిమాల్లో చూపించేవారని గుర్తు చేసుకున్నారు. నేటి నిర్మాతలు, దర్శకులు, హీరోలు అలనాటి సినిమా రంగం పాటించిన నీతిని, విలువలను, సమాజ క్షేమాన్ని అన్నిటిని ధ్వంసం చేయటమే పనిగా పెట్టుకుని, సినిమాలను రూపొందిస్తున్నారని మండిపడ్డారు. సినిమాలకు సంబంధించి రెండు తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాల ముందు వారు కొన్ని అంశాలను ఉంచారు. సినిమాల్లో తీవ్రమైన హింస, అశ్లీలత, పచ్చి బూతు పాటలు, మాటలు, అంధ విశ్వాసాలు నివారించేందుకు సెన్సార్ బోర్డు సభ్యులకు సరైన మార్గ దర్శకం చేయాలని సూచించారు. సెన్సార్ బోర్డు సభ్యులుగా ఎలాంటి వత్తిళ్ళకు లొంగని సామాజిక బాధ్యత గల మేధావులను, వివిధ ప్రగతిశీల సాంస్కృతిక ఉద్యమ కారులను, వివిధ సేవారంగ ప్రముఖులను నియమించాలని కోరారు. హీరోలు చట్ట విరుద్ధమైన, నేర స్వభావంతో సాగే కథాంశాలతో వచ్చే సినిమాలకు సెన్సార్ బోర్డు వారు ఎంత మాత్రం అనుమతి ఇవ్వకూడదని హితవు పలికారు. తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న మంచి నిర్ణయాన్ని ఆదర్శంగా తీసుకుని, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా బెన్ఫిట్ షోలను రద్దు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ ప్రకటన విడుదల చేసిన వారిలో మానవ వికాస మండలి కన్వీనర్ రేకా కృష్ణార్జునరావు, స్టెప్ వ్యవస్థాపకులు డాక్టర్ ప్రత్యూష సుబ్బారావు,ఓపీడీఆర్ ఆలిండియా అధ్యక్షుడు సి. భాస్కరరావు, అరసం ఏపీ అధ్యక్షులు రాచపాళెం చంద్రశేఖరరెడ్డి, ఆచార్యా నాగార్జున యూనివర్సిటీ కాలేజీ రిటైర్డ్ ప్రిన్సిపాల్ డాక్టర్ అబ్దుల్ నూర్ బాషా, దళిత బహుజన ఫ్రంట్ జాతీయ ప్రధాన కార్యదర్శి మేళం భాగ్యారావు, లాల్ -నీల్ మైత్రి వేదిక ప్రతినిధి రేకా చంద్ర శేఖరరావు, అశ్లీలతా ప్రతిఘటనా వేదిక ఏపీ అధ్యక్షులు ఈదర గోపీ చంద్, ప్రజా వేదిక కన్వీనర్ కె.కుమార్ రెడ్డి, చైతన్య సాహితీ వేదిక కో- కన్వీనర్ గోలి మధు, సీనియర్ ట్రేడ్ యూనియన్ నాయకులు బొజ్జా భిక్షమయ్య, అడ్వకేట్ పాటి బండ్ల కోటేశ్వరరావు, సామాజిక ఆంధ్ర మహాసభ ప్రతినిధి చెముకుల సుధాకర్, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ చిలువూరు నాగేశ్వరరావు, మహా జ్ఞాన సమాజం అధ్యక్షులు విశ్వనాథ్, ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్య మండలి నాయకులు కంచర్ల కాశయ్య, విశ్వశాంతి కళా పరిషత్ కన్వీనర్ పొట్లాబత్తుని లక్ష్మణరావు, కవి, సాహితీ విమర్శకులు ఎ.రజాహుస్సేన్, కుల అసమానతల నిర్మూలన పోరాట సమితి ప్రతినిధి బందారి లక్ష్మయ్య, మానవ హక్కుల వేదిక, సామాజిక కార్యకర్తలు మార్పు శరత్,ఆకురాతి సతీష్, కూరపాటి సాంబశివరావు, అఖిల భారత వ్యవసాయ గ్రామీణ కార్మిక సంఘం ప్రతినిధి లోకం భాస్కరరావు తదితరులు ఉన్నారు.

## హాజీ గౌస్ కు ఘనంగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన టిడిపి ముస్లిం శ్రేణులు



**కనిగిరి జనవరి 1 వార్తా ప్రభ ప్రతినిధి** కనిగిరి నియోజకవర్గం పామూరు పట్టణంలోని టిడిపి ముస్లిం నాయకులు,షేక్ హాజీ గౌస్ స్వగృహంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. పామూరు పట్టణంలోని ముస్లిం మైనారిటీ నాయకులు షేక్ హాజీ గౌస్ కు పూలమాలలు వేసి దుశ్శాలవతో నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కేక్ కట్ చేసి నూతన సంవత్సర సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పామూరు పట్టణ టిడిపి ఫోర్ మెన్ కమిటీ సభ్యులు షేక్ గౌస్ బాషా, టిడిపి బూత్ ఇన్చార్జులు ఫత్తు మస్తాన్, మాచర్ల రహిమాన్, దర్గా కమిటీ సభ్యులు షేక్ మీరా మొహిద్దిన్, పామూరు పట్టణ ముస్లిం నాయకులు షేక్ సింగనపల్లి హాజీ మస్తాన్, షేక్ సత్తార్, సలాం ఖాజా మొహిద్దిన్, షేక్ రఫీ,ముప్పర్లపాటి బాదుల్లా, తదితరులు నూతన సంవత్సర సంబరాల్లో పాల్గొన్నారు.

## నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొన్న ఎంపీపీ తూమాటి



**చేజర్ల జనవరి 01 (వార్తాప్రభ)** మండల కేంద్రంలోని చేజర్ల అరుంధతీయ వాడలోని ఓ చర్చిలో నూతన సంవత్సర వేడుకల్లో చేజర్ల మండల పరిషత్ అధ్యక్షులు తూమాటి విజయ భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు.ఈ చర్చి నిర్వాహకులు మంగలి వెంకటేశ్వర్లు పెంచల నరసమ్మల ఆహ్వానం మేరకు పాస్టర్ క్రాంతి కుమార్ ప్రార్థనల నడుమ నూతన సంవత్సర వేడుకలు స్థానికులతో ఘనంగా నిర్వహించారు.మండల అధ్యక్షులు మాట్లాడుతూ చేజర్ల గ్రామ మరియు మండల ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

## గ్రేస్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు



**ఇబ్రహీంపట్నం జనవరి 01 (వార్తా ప్రభ ప్రతినిధి):-** మండల పరిధిలోని కేతనకొండ గ్రామంలోని గ్రేస్ మినిస్ట్రీస్ సంస్థ ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. గ్రేస్ మినిస్ట్రీస్ డైరెక్టర్ మోగులూరి ఎలీషా మాట్లాడుతూ ఈ నూతన సంవత్సరములో తెలుగు రాష్ట్రల ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని, ప్రపంచ దేశాలలో శాంతి, సమాధానము ఉండాలని, ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలని, రైతులు సంతోషంగా ఉండాలని, పంటలు బాగా పండాలని ,రాష్ట్ర ప్రభుత్వాల కొరకు, నాయకులు,అధికారుల కొరకు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. దేవుని దివ్యమైన కాపుదల, భద్రత అందరికి ఉండాలని ఆశించారు.ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎంపీపీ పాలడుగు జ్యోత్స్న మాట్లాడుతూ ఈ నూతన సంవత్సరములో ప్రజలందరూ సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. నూతన సంవత్సర కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో జూపూడి సర్పంచ్ కాకి దేవమాత, తుమ్మలపాలెం సర్పంచ్ వెంకటరమణ, వైస్ ఎంపీపీ బండి నాగమణి, మూలపాడు తెలుగుదేశం నాయకులు గరికిపాటి శివ, పటాన్ నాగులు, గ్రేస్ మినిస్ట్రీస్ సెక్రటరీ సుమలత, పెద్దలు అబ్రహం,యోబు, మాణిక్యరావు, ప్రభుదాస్, హరీష్, రవి, నాగరాజు, డేవిడ్ రాజు , సంఘ పెద్దలు, విశ్వాసులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## వక్ఫ్ బోర్డ్ ఉద్యోగి షఫీఉల్లా మృతికి సంతాపం తెలిపిన అబ్దుల్ అజీజ్

**విజయవాడ, జనవరి 1 (వార్తాప్రభ ప్రతినిధి)**ఏపీ వక్ఫ్ బోర్డ్ ఉద్యోగి షేక్ షఫీఉల్లాగుండె పోటుతో మృతి చెందడం, వక్ఫ్ బోర్డ్ ఉద్యోగులకు విస్మయం కలిగించిందని, ఆయన మరణం వక్ఫ్ బోర్డ్ కు తీరని లోటని ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్, నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ అన్నారు. షఫీఉల్లా మృతి పట్ల అబ్దుల్ అజీజ్ సంతాపం ప్రకటించారు. ఈ సందర్భంగా షేక్ షఫీఉల్లా చేసిన పనితీరును గుర్తు చేసుకున్నారు. వక్ఫ్ బోర్డ్ కార్యాలయం మంచి ఆత్మీయుని కోల్పోయిందని, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. విధి నిర్వహణలో మృతిచెందిన షఫీఉల్లా కుటుంబ సభ్యులకు అన్నీ విధాల అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

## చిరు వ్యాపారులను అన్ని విధాలా ఆదుకోవాలి

**ఉరవకొండ:జనవరి 1 (వార్తాప్రభ ప్రతినిధి)**ఉరవకొండ పట్టణంలో తోపుడు బండ్లు, వివిధ ఆరుబయట ప్రదేశాల్లో కాయగూరలు, ఆకుకూరలు అమ్మకాలు చేసుకుంటూ జీవనోపాధి కొనసాగిస్తున్న చిరు వ్యాపారులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని సీపీఐ ఉరవకొండ నియోజకవర్గం కార్యదర్శి మల్లికార్జున తెలిపారు. బుధవారం స్థానిక గవి మఠం ఆలయం ఆవరణలో ఏఐటీయూసీ అనుబంధ చిరు వ్యాపారులు నూతన సంవత్సర వేడుకలను నిర్వహించారు. కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు.

# నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ.



**కూకట్ పల్లి జనవరి1(వార్తాప్రభ):** ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని సురభి రవీందర్రావు తెలంగాణ రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యులను, ఆయన సతీమణి దుర్గా వాణి సురభి లను రాజేశ్వరి ఓల్డ్ ఏజ్ హోమ్ నిర్వాహకులు బుధవారం నాడు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి అనంతరం నూతన ఆంగ్లసంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు. నూతన సంవత్సరంలో అందరూ సంతోషంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో వెంకట్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# పురుగుల మందు తాగి వ్యక్తి మృతి- ఎస్సై పిల్లల రాజు



**దంతాలపల్లి జనవరి 1 (వార్తా ప్రభ)**పురుగుల మందు తాగి వ్యక్తి మృతి చెందినట్లు దంతాలపల్లి ఎస్సై పిల్లల రాజు తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయిపెద్ద ముప్పారం గ్రామానికి చెందిన ఉత్తం సోమయ్య వయసు 65. ఇతను గత కొంతకాలం నుంచి మద్యానికి బానిసై , ఇంట్లో కుటుంబ అవసరాలు పట్టించుకోకుండా, గొడవ పడుతూ ఇబ్బందులు పెట్టేవాడు. ఈ క్రమంలోనే 26. 12 . 2024 న తన భార్య , వారి బంధువుల ఫంక్షన్ కి వెళ్లే క్రమంలో, ఆ ఫంక్షన్ వద్దని చెప్పి ఆమెతో గొడవపడి , క్షణికావేశంతో వారి ఇంట్లోనే ఉన్నా పురుగుల మందు త్రాగగా , వెంటనే అతన్ని వరంగల్ ఎంజీఎం తరలించి చికిత్స చేయించుచుండగా, మంగళవారం 31.12.2024 రాత్రి 10 గంటలకు ఎంజీఎం వరంగల్ లో చనిపోవడం జరిగిందని తెలిపారు. మృతుడి భార్య సాయమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# "ఎమ్మెల్యే మందుల సామేలుకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు" కొప్పుల నిరంజన్ రెడ్డి



**అడ్డగూడూరు: జనవరి 1( వార్త ప్రభ)** నూతన సంవత్సరం సందర్భంగా తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు ని హైదరాబాదులోని ఆయన నివాసంలో బుధవారం పీఏసీఎస్ చైర్మన్ కొప్పుల నిరంజన్ రెడ్డి మర్యాదపూర్వకంగా ఎమ్మెల్యేను కలిశారు. తదనంతరం ఎమ్మెల్యే కు పూల బోకే అందజేసి, శాలువతో సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట కాం గ్రెస్ సీనియర్ నాయకులు పూజారి నర్సయ్య గౌడ్ పాల్గొన్నారు.

# కొత్త సంవత్సరం ప్రతి ఒక్కరిలో సరికొత్త ఉత్సాహాన్ని నింపాలి...టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం



**కూకట్ పల్లి,జనవరి 1(వార్తాప్రభ):** నియోజకవర్గ ప్రజలు నూతనోత్సాహం తో కొత్త సంవత్సరానికి స్వాగతం పలకాలని, ఆశలు ఆశయాలూ తీర్చే బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాల నీ టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం పేర్కొన్నారు. నూతన సంవత్సరం సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ని తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలను టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం తెలియజేశారు. మరియు నూతన సంవత్సరం పురస్కరించుకొని టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగంని వారి నివాసంలో కూకట్ పల్లి నియోజకవర్గం డివిజన్ అధ్యక్షులు, డివిజన్ మహిళా అధ్యక్షురాళ్లు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు నూతన సంవత్సరం సందర్భంగా మర్యాదపూర్వకంగా కలసి పుష్పగుచ్ఛాలు అందజేసి శాలువాలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ జరిగిపోయిన సంవత్సరంలో ఏం చేశామని సమీక్షించుకుని,గెలుపోటములని, మానావమానాలని,బేరీజు వేసుకుని, తమ లక్ష్యాలని, లక్షసాధన మార్గాలని నిర్ధారించుకుని, పనికి రానివాటిని పక్కకి పెట్టి, అవసరమైన వాటిని చేపట్టానికి నిర్ణయించుకోవలసిన సమయం ఇది అనిఅన్నారు. నూతన సంవత్సరంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు అంత సుఖ సంతోషాలతో ఉండాలని పార్టీ పటిష్టతకు మరింత పాటు పడాలని సూచించారు. ప్రజలు నూతనోత్సాహంతో కొత్త సంవత్సరానికి స్వాగతం పలకాలని, ఆశలు ఆశయాలూ తీర్చే బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తురారన్నారు. ఈ కార్యక్రమంలో ఏ బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, డివిజన్ అధ్యక్షులు కృష్ణ రాజ్ పుత్, మొయినుద్దీన్, కుక్కల రమేష్, మేకల రమేష్, మహేష్ యాదవ్, ఏ, బి బ్లాక్ మహిళా అధ్యక్షురాళ్లు రమాదేవి, సంధ్య, రాష్ట్ర మహిళా నాయకురాలు జ్యోతి, డివిజన్ మహిళా అధ్యక్షురాళ్లు విజయలక్ష్మి, జ్యోతి, కృష్ణవేణి, జోజోమ్మ, రజిత, భారతమ్మ, సీనియర్ నాయకులు పులి శ్రీకాంత్ పటేల్ గౌడ్, పులి శివకుమార్ గౌడ్, అక్తర్, సుంకన్న, ప్రకాష్ ముదిరాజ్, శేఖర్ గజానంద్, మాదిరి శ్రీను, బందీగా బాలనరసింహ, నరేష్, సలీం, జెల్ల శివ, తరుణ్ గౌడ్, అరుణ్ గౌడ్, అరుణ్ పిళ్ళై, షాహెన్న తదితరులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# రాజగోపాల్ తాతయ్య నివాసంలో నూతన సంవత్సరం వేడుకలు



**జగ్గయ్యపేట జనవరి 1 (వార్తప్రభ)**నూతన సంవత్సరం (2025) సందర్భంగా జగ్గయ్యపేట పట్టణంలో శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య నివాసంలో నూతన సంవత్సరం వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు తాతయ్య కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా తాతయ్య పలువురికి శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నెట్టెం రఘురామ్ నివాసానికి వెళ్లి రఘురామ్ కి పూల మొక్కను అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

# రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తి సింగరేణి లక్ష్యం!!

● ఆశాజనకంగా డిసెంబర్ నెల బొగ్గు ఉత్పత్తి ● అండర్ గ్రౌండ్ బొగ్గు ప్రొడక్షన్ పెంచేలా చర్యలు ● సింగరేణి ఆర్జీ1 ఏరియా జనరల్ మేనేజర్ డి.లలిత్ కుమార్




**పెద్దపల్లి/ గోదావరిఖని: జనవరి 1 (వార్తాప్రభ ప్రతినిధి)** రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తి సింగరేణి లక్ష్యం అని తెలిపారు సింగరేణి ఆర్జీ1 ఏరియా జనరల్ మేనేజర్ డి.లలిత్ కుమార్. ఈ మేరకు బుధవారం గోదావరిఖని ఆర్.సి.ఓ.ఏ. క్లబ్ లో మీడియా సమావేశం ఏర్పాటు చేసి డిసెంబర్ నెల ఉత్పత్తి, ఉత్పాదకత అంశాలను ఇతర వివరాలను వెల్లడించారు జనరల్ మేనేజర్ లలిత్ కుమార్. ఆశాజనకంగా డిసెంబర్ నెల బొగ్గు ఉత్పత్తి సాధించినట్లు, అండర్ గ్రౌండ్ అలాగే ఓపెన్ కాస్ట్ ద్వారా 90% ప్రొడక్షన్ జరిగినట్లు తెలిపారు. రక్షణ నేపథ్యంలో నిత్యం అవగాహన కార్యక్రమాలు గనులలో ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి కార్మికుడు రక్షణకు ప్రాధాన్యత ఇస్తూ ఉత్పత్తిపై దృష్టి సారించాలన్నారు. అండర్ గ్రౌండ్ బొగ్గు ప్రొడక్షన్ పెంచేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. కార్మికుల శ్రేయస్సు కోసం సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. సిఎస్ఆర్ నిధులను వినియోగించి సమాజ సేవలో ముందు వరుసలో నిలుస్తున్నట్లు తెలిపారు. మీడియా సమావేశంలో పర్సనల్ డివైజియం కిరణ్ బాబు, ఎస్ఓ టు జిఎం గోపాల్ సింగ్, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ హనుమంతరావు, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే గాంధీ కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన పురేందర్ రెడ్డి

**కూకట్ పల్లి,జనవరి01(వార్తాప్రభ):**శేర్లింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ పి ఎ సి రాష్ట్ర చైర్మన్ నీ రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురేందర్ రెడ్డి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర సందర్భముగా కేక్ కట్ చేసి శు



భాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులు జనం పల్లి పురంధర్ రెడ్డి మాట్లాడుతూ నూతన సంవత్సరము లో మన కాలనీవా సులు అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని అదేవిధంగా అష్ట ఐశ్వర్యాలు తో ఆరోగ్యంగా ఉండాలని భగవ ంతుని కోరుచు న్నాను పేరుపేరు నా వారి కుటుంబ సభ్యులం దరికీ నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కార్యదర్శి ఆర్ రామచంద్రరావు,జి. ప్రసాద్,ఎస్ శ్రీధర్ రావు, సూర్యనారాయణ,ఏక్నాథ్,జి రాఘవేందర్,ప్రసాద్, శ్రీనివాసరావు, కాలనీవాసులు పాల్గొని పాల్గొన్నారు.

# జగ్గయ్యపేట సంక్రాంతి ఆటల పోటీల కరపత్రాలు ఆవిష్కరణ.



**జగ్గయ్యపేట రూరల్ జనవరి 1 (వార్తప్రభ)** డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ, ఐద్వా, సిఐటియు, ఆవాజ్ మరియు ప్రజానాట్యమండలి సంయుక్తాధ్వర్యంలో సంక్రాంతి పండగ సందర్భంగా సంక్రాంతి ఆటలు యువజన మైత్రికి బాటలు అనే నినాదంతో మండలంలోని షేర్ మహమ్మద్ పేట గ్రామంలో ఈనెల 6వ తేదీ నుండి 14వ తేదీ వరకు గ్రామంలో నిర్వహించే గ్రామస్థాయి ఆటల పోటీల కరపత్రాలను మంగళవారం రాత్రి ప్రజాసంఘాల నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ గత 40 సంవత్సరాల నుండి గ్రామ యువత పేకాట, జూదం వంటి వాటి వైపుకు వెళ్లకుండా క్రికెట్, షటిల్, చెస్, వ్యారమ్స్, వ్యాసరచన, కబాడ్డి, ముగ్గులు, రన్నింగ్, సైకిల్ స్లో, మోకులాగుడు, మ్యూజికల్ చైర్స్, రన్నింగ్ వంటి పోటీలను నిర్వహించడం జరుగుతుందని ఈనెల 14వ తేదీ రాత్రి ఈ పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందించడం జరుగుతుందన్నారు. అనంతరం 2025 నూతన సంవత్సరం సందర్భంగా ప్రజా సంఘాల నాయకుల ఆధ్వర్యంలో కేక్ కటింగ్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి సీట్లు పంచారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు షేక్ గౌస్ మియా, ఎస్ రామనాథం, జే వెంకటరావు, షేక్ బడే మియా, షేక్ మేరా సాహెబ్, దంతాల వెంకటేశ్వర్లు, కోటా రవికుమార్, ఎస్ ప్రణయ తేజ, క్రీడాకారులు పాల్గొన్నారు.

# కవి సోమన్న పుస్తకావిష్కరణ తాజ్ హొటల్,హైదరాబాద్ లో



**హైదరాబాద్, జనవరి 1 (వార్తాప్రభ ప్రతినిధి)**పెద్దకడబూరు మండల పరిధిలోని కంబదహాళ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గణితోపాధ్యాయుడుగా పనిచేస్తున్న ప్రముఖ బాలసాహిత్యవేత్త ,బాలబంధు గద్వాల సోమన్న రచించిన 61వ పుస్తకం "చిరు దివ్వెలు" పుస్తకావిష్కరణ తాజ్ మహల్ హొటల్, హైదరాబాద్ లో ఘనంగా ఆవిష్కరించారు.మహర్షి వాల్మీకి సాంస్కృతిక సేవా సంస్థ ,హైదరాబాద్ వారు ఆంగ్ల నూతన సంవత్సరం–2025 సందర్భంగా నిర్వహించిన కవి సమ్మేళనం మరియు పుస్తకాల ఆవిష్కరణ మహోత్సవం కార్యక్రమంలో సోమన్న రచించిన "చిరు దివ్వెలు" పుస్తకాన్నిముఖ్య అతిథి పద్మశ్రీ డా.కొలకలూరి ఇనాక్,విశ్రాంత భూగర్భ గనుల శాఖ అధికారి డా.వి.డి.రాజగోపాల్,కళాపోషకులు విశ్రాంత అటవీశాఖ అధికారి శ్రీ ఎ. ఎల్.కృష్ణారెడ్డి,కళారత్న డా.బిక్కి కృష్ణా,డా.జె.విద్యాధర్, తె. ర.సం. అధ్యక్షులు నాళేశ్వరం శంకరం,గజల్ క్వీన్ వాసిరెడ్డి మల్లీశ్వరి, సినీ గీత రచయిత రి సాదనాల వేంకట స్వామి నాయుడు మరియు విచ్చేసిన ప్రముఖుల చేతుల మీద ఆవిష్కరింపబడింది. అనంతరం ఈ పుస్తకాన్ని ఎ.ఎల్.కృష్ణారెడ్డి కి అంకితమిచ్చారు.రమారమి 6 వసంతాల కాల వ్యవధిలో 61 పుస్తకాలు రచించి,పలు చోట్ల వాటిని ఆవిష్కరించిన గద్వాల సోమన్న అవిరళ కృషిని ప్రశంసిస్తూ సత్కరించారు. ఈ కార్యక్రమంలో గాయకుడు శ్రీ.డా. అరవా రవీంద్రబాబు,డప్పు కళాకారుడు కేశవయ్య, ఉపాధ్యాయులు ఎ. నాగేశ్వరరావు,కొప్పుల ప్రసాద్, కవులు, సాహితీమిత్రులు మరియు పాత్రికేయులు పాల్గొన్నారు.

# ఘనంగా నూతన సంవత్సర దినోత్సవ వేడుకలు

**అనంతపురం జనవరి 1 (వార్తాప్రభ ప్రతినిధి)**అనంతపురం నగరంలోని వడ్డెర్ల సంఘం జిల్లా కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు బుధవారం ఆ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు కుంచపు వడ్డే వెంకటేశులు ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. రాష్ట్ర అధ్యక్షుడు దేవళ్ళ మురళి ప్రత్యేక అతిథిగా హాజరై వడ్డెర్ల కులస్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతూ ప్రజల శ్రేయస్సు కోసం పనిచేస్తుందని తెలిపారు.



# గోపికా గీతం

(తిరుప్పావై)

ధనుర్మాస స్నాన, వ్రత సంకీర్తనం

## పదిహేడవ పాశురం

"అమ్బరమే , తణ్ణీరే శోఱే అఱమ్ శెయ్యుమ్
ఎమ్బెరుమాన్ ! నన్దగోపాలా! ఎళున్దిరాయ్
కొమ్బనార్కెల్లామ్ కొళున్దే ! కులవిళక్కే
ఎమ్బెరుమాట్టి! యశోదాయ్! అఱివురాయ్!
అమ్బర మూడఱుత్తోఙ్గి యులగలన్ద
ఉమ్బర్ కోమానే ! ఉఱఙ్గాదెళున్దిరాయ్
శెమ్ పొర్కళ లడిచ్చెల్వా ! బలదేవా !
ఉమ్బియుమ్ నీయు ముఱఙ్గేలో రెమ్బావాయ్."

**వివరణ:** అమ్బరమే, తణ్ణీరే, శోఱే అన్న ధర్మాన్ని ఆచరించే యాదవహృదయకారుణ్యమూర్తి నందగోపా!
మీరు మేల్కొని, ఈ గొల్ల గోపికల కోరికలను ఆలకించండి.మీరు గొల్లకులానికి మంగళదీపము, యాదవ వంశానికి వెలుగులకి కేంద్రం.ఓ యశోదమ్మా!మీ కుమారుడు నిద్రను వీడి మేల్కొనమని మేము పిలుస్తున్నాము.ఆకాశమంత ఎత్తుకెదిగి, సమస్త లోకాలను కొలిచిన గోపాలకృష్ణుడు,దేవతలకే ప్రభువైన మహావిష్ణువు, ఇక నిద్రలేచాలి!మేరుగు బంగారు వంటి పాదయుగళాలు కలిగిన బలరామా!నీ తమ్ముడు శ్రీకృష్ణుడుతో కలిసి, ఇంకా నిద్రపోవడం తగదు.మీ ఇద్దరూ మేల్కొని, ఈ గోపికల భక్తిని ఆనందపరచండి.

**సందేశం:** ఈ పాశురం భక్తుల శరణాగతి భావన మరియు దైవ కరుణను పొందడంలో సహకారాన్ని ప్రతిపాదిస్తుంది. 1. ధర్మబుద్ధితో దానాలు చేయడం మనకు దైవానుగ్రహాన్ని అందించగలదు. 2. భగవంతుని సేవలో నిబద్ధతతో, భక్తుల కోరికలను ఆయన తీరుస్తాడనే విశ్వాసం ఉంటుంది. 3. భక్తులు కలిసి దైవాన్ని మేల్కొల్పడానికి, వారి ప్రార్థన ద్వారా దివ్య అనుభూతి పొందుతారు.

**భక్తుల పిలుపు:** "ఓ నందగోపా, యశోదమ్మా, బలరామా! మీరు మేల్కొని, మీ అనుగ్రహంతో మా కోరికలను నెరవేర్చండి.మీ దివ్యసన్నిధిని అనుభవించేందుకు మాకు అనుమతించండి!"

ఆండాళ్ తిరువడిగలే శరణం

రచయిత - వై.ఎస్. యాదవ్,
చైర్మన్, జై యాదవ్ జై మాధవ్ ట్రస్ట్.

# జగ్గయ్యపేట బీజేపీ పట్టణ ప్రధాన కార్యదర్శులుగా జొన్నలగడ్డ షణ్ముఖ, షేక్ సుభాని.





**జగ్గయ్యపేట జనవరి1 (వార్తప్రభ)** పట్టణంలోని జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో జగ్గయ్యపేట బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శులుగా జొన్నలగడ్డ షణ్ముఖ మరియు షేక్ సుభాని నియమించినట్టు పట్టణ అధ్యక్షులు యాపంగు రాజా తెలియజేశారు. అనంతరం వారికి నియామక పత్రం అందజేశారు. వీరికి జగ్గయ్యపేట పట్టణ కార్యకర్తలు,నాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్, టౌన్ అధ్యక్షులు యాపంగ రాజా, బీజేపీ నాయకులు ఆర్కే నాయుడు, జగ్గయ్యపేట మండల అధ్యక్షుడు పగిడి పత్తి తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

# ఈ ఏడాదికి బెస్ట్ సినిమా.. 'అమరన్'పై జాన్వీ కపూర్ రివ్యూ..



శివకార్తికేయన్, సాయి పల్లవి ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం 'అమరన్'. ఈ ఏడాది దీపావళి కానుకగా ప్రేక్షకుల ముందుకువచ్చిన ఈ సినిమా విజయాన్ని సాధించింది. 2014లో జమ్మూకశ్మీర్ లో ఉగ్రవాదులతో పోరాటం చేస్తూ అసువులు బాసిన వీరుడు మేజర్ ముకుంద్ వరదరాజన్ జీవిత కథతో రూపొందిన ఈ చిత్రంపై ఇప్పటికే ఎంతోమంది స్టార్స్ ప్రశంసలు కురిపించారు. తాజాగా నటి జాన్వీకపూర్ ఈ చిత్రంపై రివ్యూ ఇచ్చారు. ఈ ఏడాదికి 'అమరన్' బెస్ట్ చిత్రమని పేర్కొన్నారు. "ఈ సినిమా చూడటం కొంచెం ఆలస్యమైంది. ఈ చిత్రంలో ప్రతీ సన్నివేశం భావోద్వేగంతో నిండిఉంది. ఒక మంచి సినిమాతో ఈ ఏడాదిని ముగించాను. 'అమరన్' నా హృదయాన్ని కదిలించింది. ఇందులోని ఎమోషన్స్ నా హృదయాన్ని బరువెక్కించాయి" అని రాసుకొచ్చారు. అక్టోబర్ 31న పలు భాషల్లో 'అమరన్' ప్రేక్షకుల ముందుకువచ్చింది. 'ఇండియాస్ మోస్ట్' అనే పుస్తకంలోని మేజర్ వరదరాజన్ కథ ఆధారంగా ఇది రూపొందింది. వరదరాజన్‌గా శివ కార్తికేయన్ నటించగా, భార్య ఇందు రెబెకా జాన్ వర్ఘీస్ పాత్రలో సాయిపల్లవి నటించారు. తమిళంలో సోనీ పిక్చర్స్‌తో కలిసి కమల్‌హాసన్ ఈ చిత్రాన్ని నిర్మించారు. ముకుంద్, ఇందు మధ్య సన్నివేశాలు హృద్యంగా తెరకెక్కించారు. వ్యక్తిగత జీవితమే కాకుండా, మరోవైపు వృత్తి జీవితాన్నీ అంతే సహజంగా తెరపై ఆవిష్కరించారు. హృద్యమైన ఓ ప్రేమకథతో పాటు, దేశభక్తిని రగిలించే సైనికుడి స్ఫూర్తిదాయకమైన ప్రయాణాన్ని పరిపూర్ణంగా ఆవిష్కరించిన ఈ సినిమాపై సినీ, రాజకీయ ప్రముఖులు ప్రశంసలు కురిపించారు. ప్రస్తుతం ఈ చిత్రం నెట్‌ఫ్లిక్స్ వేదికగా ప్రసారమవుతోంది. తమిళం, తెలుగు, మలయాళం, కన్నడ, హిందీ భాషల్లో ఇది అందుబాటులో ఉంది.

# భాష, సాంస్కృతిక వైభవ పరిరక్షణే ధ్యేయం

● అజో-విభొ-కందాళం ఫౌండేషన్, జాషువా సాంస్కృతిక వేదిక సంయుక్త ఆధ్వర్యంలో జాతీయస్థాయి నాటికల పోటీలు



**విజయవాడ,జనవరి 1 (వార్తాప్రభ) :** నానాటికీ అంతరించిపోతున్న భాషలను కాపాడటంతోపాటు భారతీయ, సాంస్కృతిక, సాహిత్య వైభవాన్ని కాపాడటమే లక్ష్యంగా ఈనెల రెండో తేదీ నుంచి ఐదో తేదీ వరకూ అజో-విభొ- కందాళం ఫౌండేషన్, జాషువా సాంస్కృతిక వేదిక సంయుక్త ఆధ్వర్యంలో జాతీయస్థాయి నాటికల పోటీలు, సాహిత్య సదస్సులు, విశిష్ట వ్యక్తులకు గౌరవ పురస్కారాల ప్రదాన కార్యక్రమాలను ఏర్పాటుచేశామని అజో-విభొ-కందాళం ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఆచార్య అప్పాజోస్యుల సత్యనారాయణ (యుఎస్ఎ) వెల్లడించారు. విజయవాడ గవర్నర్‌పేటలోని బాలోత్సవ భవనంలో బుధవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అజో-విభొ-కందాళం ఫౌండేషన్ 1993లో ఏర్పాటైందని,నాటి నుంచి నేటి వరకూ అనేక సాహిత్య, సాంస్కృతిక, సామాజిక సేవా కార్యక్రమాలను కొనసాగిస్తూ వస్తోందన్నారు. 32 సంవత్సరాలుగా 'ప్రతిభా మూర్తి జీవితకాల సాధన సత్కారోత్సవం'ను ఉభయ తెలుగు రాష్ట్రాల్లోని అనేక నగరాల్లో నిర్వహిస్తున్నామని తెలియజేశారు. సాహిత్య, కళా, సాంస్కృతిక, సాంఘిక సేవా రంగాల్లో ప్రతిఫలాపేక్ష, ప్రయోజనం కానీ ఆశించకుండా సేవా కార్యక్రమాలను కొనసాగిస్తున్నామని తెలిపారు.సృజనాత్మక ప్రతిభను కనబర్చిన ప్రతిభామూర్తులను సత్కరించుకోవడం తమకు గర్వకారణమన్నారు. 2003 నుంచి సంస్కృతాంధ్ర భాషల్లో కృషిచేసిన వారికి 'విశిష్ట సాహితీ మూర్తి జీవితకాల సాధన పురస్కారం', సరిలేరు నీకెవ్వరు విశిష్ట పురస్కారం'ను అందజేస్తున్నా మని పేర్కొన్నారు.విశిష్ట పురస్కార గ్రహీతలకు ఒక్కొక్కరికి రూ.25 వేల నగదు అందిస్తామన్నారు.తెలుగు నాటక రంగానికి దశాబ్దాల తరబడి విశేష సేవలందించిన వారికి 2001 నుంచి 'రంగస్థల సేవా మూర్తి జీవితకాల సాధన పురస్కారం'లను అందజేస్తున్నామన్నారు. మూడో తేదీన రంగ స్థల సేవా మూర్తి జీవితకాల సాధన పురస్కారం-2 ను ఏటేటా ముగ్గురికి నాటక రంగ కళాకారులకు రూ.10 వేలు చొప్పున నగదు బహుమతి కూడా ఇస్తున్నామన్నారు. 4న విశిష్ట సాహితీమూర్తి జీవితకాల సాధన పురస్కారం పెనుగొండ లక్ష్మీనారాయణకు సన్మానం, రూ.50 వేలు నగదు బహుమతి అందజేస్తున్నా మన్నారు. 5న ప్రతిభామూర్తి పురస్కారాన్ని ఆచార్య తంగిరాల వెంకట సుబ్బారావుకు సన్మానం రూ.లక్ష నగదు బహుమతిని అందజేస్తామని వివరించారు. అజో-విభొ-కందాళం ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.వి.రామానుజాచార్యులు మాట్లాడుతూ తమ ఫౌండేషన్ ద్వారా తెలుగు సాహిత్యం, తెలుగు సంస్కృతి మరింత వ్యాప్తికోసం కృషిని కొనసాగిస్తున్నామన్నారు.తెలుగు సాంస్కృతిక వైభవాన్ని ప్రపంచానికి చాటిచెప్పడానికి కృషిచేస్తున్నట్లు తెలిపారు. జాషువా సాంస్కృతిక వేదిక కన్వీనర్ గుండు నారాయణరావు మాట్లాడుతూ అజో-విభొ-కందాళం ఫౌండేషన్ తమ సంస్థతో కలిసి విజయవాడలో ఇలాంటి కార్యక్రమం నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. 32 మంది నిష్ణాతులైన సాహితీవేత్తలు, విశేష నటనా అనుభవం ఉన్న ఎందరో కళాకారులు ఈ కార్యక్రమాల్లో పాల్గొంటున్నారన్నారు. తెలుగు డ్రామా నిర్వాహకులు డి.రామకోటేశ్వరరావు మాట్లాడుతూ తెలుగు భాష పరిరక్షణ కోసం, సాంస్కృతిక రంగానికి ఆరు దశాబ్దాలుగా సేవలందిస్తున్న అప్పాజోస్యుల సత్యనారాయణ, ఆచార్య డివిఎస్‌మూర్తిలను గురువారం ఉదయం 11 గంటలకు బాలోత్సవ భవనంలో ఘనంగా సత్కరించనున్నట్లు తెలిపారు.రంగస్థల ప్రముఖులు, సినీ ఆర్టిస్ట్ వైఎస్ కృష్ణేశ్వరరావు మాట్లాడుతూ రాజధాని కేంద్రమైన విజయవాడలో ఇంత పెద్దఎత్తున సాంస్కృతిక ఉత్సవాలు ఏర్పాటుచేయటం అభినందనీయమన్నారు.ఉత్సవాల ప్రిన్సిపాల్ కోఆర్డినేటర్ జి.వి.రంగారెడ్డి మాట్లాడుతూ అంతరించిపోతున్న భాషలు, సాంస్కృతిక వైభవాలను కాపాడటానికి అజో-విభొ-కందాళం ఫౌండేషన్, జాషువా సాంస్కృతిక వేదికలు కృషిచేస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధి చలసాని కృష్ణప్రసాద్ పలువురు నాటక రంగ, సినీ, సాహిత్య ప్రముఖులు పాల్గొన్నారు.

**నేడు సత్యనారాయణ, డివిఎస్ మూర్తి లకు సత్కారం..** ఈ నెల 2వ తేదీ గురువారం ఉదయం 11 గంటలకు బాలోత్సవ భవనంలో జరిగే సభకు ప్రముఖ నాటక రచయిత, విశ్లేషకులు డాక్టర్ కందిమళ్ల సాంబశివరావు అధ్యక్షత వహించనున్నారు.అప్పాజోస్యుల సత్యనారాయణ, ఆచార్య డివిఎస్ మూర్తి లను సత్కరించనున్నారు. ముఖ్యఅతిథిగా కె.వి.రామానుజా చార్యులు (యుఎస్ఎ), గౌరవ అతిథులుగా ప్రముఖ నాటక, సినీ రచయిత, నటులు, దర్శకులు వైఎస్ కృష్ణేశ్వరరావు, ప్రముఖ నాటక రచయిత పి.మృత్యుంజయరావు, ఆత్మీయ అతిథులుగా శారదా కళాసమితి అధ్యక్షులు డోగిపర్తి శంకరరావు, కళావిపంచి గౌరవ అధ్యక్షులు రామరాజు శ్రీనివాసరావు తదితరులు ప్రసంగించనున్నారు. విజయవాడలోని మాకినేని బసవ పున్నయ్య విజ్ఞాన కేంద్రం (ఎంబివికె-చుక్కపల్లి పిచ్చయ్య ఎసి ఆడిటోరియం)లో గురువారం సాయంత్రం 5 గంటలకు ప్రారంభ సభ జరుగుతుంది.సాయంత్రం 6.30 గంట లకు హైదరాబాద్‌కు చెందిన కళాంజలి కళాకారుల 'అన్నదాత' నాటిక ప్రదర్శన ప్రారంభమవుతుంది. రాత్రి 8 గంటలకు రెండో ప్రదర్శనగా వేదాంతం నాటిక ప్రదర్శితం కానుంది. అనకాపల్లికి చెందిన షిరిడీ సాయి కల్చరల్ వెల్ఫేర్ అసోసియేషన్ వారు ప్రదర్శించనున్నా రు.మూడో ప్రదర్శనగా రాత్రి 9.30 గంటలకు 'వర్క్ ఫ్రం హోం' నాటిక సహృదయ, ద్రోణాదుల ప్రదర్శించనున్నారు.శుక్రవారం మొదటి ప్రదర్శనగా '(అ)సత్యం' మొదటి నాటిక ప్రదర్శితం కానుంది. విశాఖపట్టణానికి శ్రీచైతన్య కళాస్రవంతి కళాకారులు ప్రదర్శించనున్నారు. సాయంత్రం 6.15 నుంచి 7.30 వరకు సరిలేరు నీకెవ్వరు విశిష్ట దళిత సాహిత్య పురస్కార ప్రధానం జరుగుతుంది. రాత్రి 8 గంటలకు రెండో ప్రదర్శనగా 'అనశ్వరం' నాటికను విజయవాడకు చెందిన శ్రీకృష్ణా ఆర్ట్ థియేటర్ వారు ప్రదర్శిస్తారు.రాత్రి 9.30 గంటలకు మూడో ప్రదర్శనగా 'బ్రహ్మస్వరూపం'ను విజయవాడకు చెందిన మైత్రీ కళానిలయం కళాకారులు ప్రదర్శిస్తారు. 4న సాయంత్రం 6.15 నుంచి రాత్రి 7.30 గంటల వరకూ విశిష్ట సాహితీసేవామూర్తి జీవిత కాల సాధన పురస్కార సభ జరుగుతుంది. రాత్రి 8 గంటలకు తొలి ప్రదర్శన 'విడాకులు కావాలి' నాటికను తాడేపల్లి అరవింద్ ఆర్ట్స్ కళాకారులు ప్రదర్శించనున్నారు. రాత్రి 9.30 గంటలకు 'దేవరాగం' నాటికను ఉత్తరాంధ్రకు చెందిన సౌజన్య కళాస్రవంతి కళాకారులు ప్రదర్శించనున్నారు. 5న ప్రతిభామూర్తి పురస్కారోత్సవం ఆదివారం సాయంత్రం 6.15 నుంచి రాత్రి 8.15 గంటల వరకూ ప్రతిభామూర్తి పురస్కారోత్సవం జరుగుతుంది. రాత్రి 8.30 గంటలకు నాటిక పోటీల విజేతలకు బహుమతి ప్రదానం జరుగుతుంది. 3, 4,5 తేదీల్లో ఉదయం 10 గంటల నుంచి 12.30 గంటల వరకూ సాహితీ ప్రసంగాలు ఉంటాయి. ప్రతిరోజూ సభకు ముందు మహాకవి జాషువా విరచిత పద్యాలాపనను ఏర్పాటుచేశారు.

## క్యాలెండర్ ఆవిష్కరించిన ప్రభుత్వ విప్ పిడుగు హరిప్రసాద్..



**గన్నవరం, జనవరి 1 (వార్తాప్రభ) :** నూతన సంవత్సరం వేళ ఉమ్మడి కృష్ణాజిల్లా ,గన్నవరం నియోజకవర్గం , జనసేన పార్టీ నాయకులు గరికిపాటి శివశంకర్ జనసేన పార్టీ తరుపున రూపొందిచిన ఆంగ్ల సంవత్సర క్యాలెండర్ ను మంగళగిరిలోని జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో శాసన మండలిలో ప్రభుత్వ విప్ పిడుగు హరిప్రసాద్ చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది. క్యాలెండర్ మొదటి ప్రతులను ఆవిష్కరించి పార్టీ కార్యక్రమాల నిర్వహణ విభాగం చైర్మన్ కళ్యాణం శివ శ్రీనివాస్ గారికి, మీడియా విభాగం ప్రముఖులు చక్రవర్తి కి, ఏపీఐఐసీ డైరెక్టర్ మండలి రాజేష్ కి అందచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు, ఉమ్మడి కృష్ణా జిల్లా ఉపా అధ్యక్షులు బొలియశెట్టి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు...

## ఘనంగా నూతన సంవత్సరం వేడుకలు



**కంచికచర్ల,జనవరి 1 (వార్తాప్రభ) :** మండల కేంద్రమైన కంచికచర్ల గ్రామపంచాయతీ కార్యాలయంలో నూతన సంవత్సరం పురస్కరించుకొని సిబ్బంది, పంచాయతీ కార్మికులతో కలిసి కేక్ కట్ చేసి ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ నూతన సంవత్సరంలో ప్రతి ఒక్కరు సుఖసంతోషాలతో గడపాలని ఆశిస్తున్నా అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు వేల్పుల శ్రీనివాసరావు సచివాలయ సిబ్బంది పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు

## ఏపీలో రేపటి నుంచి మూడు రోజుల పాటు వాలంటీర్ల నిరసన

● ఉద్యోగ భద్రత కల్పించాలని వాలంటీర్ల డిమాండ్

● రేపు గ్రామ, వార్డు సచివాలయం అడ్మిన్ లకు వినతి పత్రాల అందజేత ●

ఎల్లుండి మోకాళ్ల మీద కూర్చొని భిక్షాటన కార్యక్రమం చేపట్టనున్న వాలంటీర్లు

**విజయవాడ, జనవరి 1 (వార్తాప్రభ) :** వాలంటీర్లకు న్యాయం చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తూ వాలంటీర్లు మూడు రోజుల పాటు నిరసన కార్యక్రమాలను చేపట్టబోతున్నారు. ఎన్నికల సమయంలో తమకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని కోరుతూ నిరసన చేపట్టనున్నట్టు స్టేట్ వాలంటీర్స్ అసోసియేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు జి. ఈశ్వరయ్య ఒక ప్రకటన ద్వారా డిమాండ్ చేశారు. నిరసన కార్యక్రమాల్లో భాగంగా జనవరి 2వ తేదీన గ్రామ, వార్డు సచివాలయం అడ్మిన్ లకు వాలంటీర్లు వినతి పత్రాలను అందజేయనున్నారు. 3వ తేదీన జిల్లా కేంద్రాల్లో మోకాళ్ల మీద కూర్చొని భిక్షాటన కార్యక్రమాన్ని చేపట్టనున్నారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ బ్యాక్ వాక్ చేస్తున్నారని గుర్తు చేస్తూ 4వ తేదీన బ్యాక్ టు వాక్ పేరుతో వాలంటీర్లు వెనుకకు నడుస్తూ నిరసన కార్యక్రమాలను చేపట్టనున్నట్టు ఈశ్వరయ్య తెలిపారు.

## తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు..

● పాల్గొన్న తెలుగుదేశం-జనసేన-బిజెపి కూటమి పార్టీ శ్రేణులు




**ఒంగోలు,జనవరి 1 (వార్తాప్రభ) :** ప్రకాశం జిల్లా, తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో 2025 నూతన సంవత్సర వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించబడ్డాయి. ఈ ఆనందకర సందర్భానికి ఉమ్మడి ప్రకాశం జిల్లా నలుమూలల నుండి విచ్చేసిన పార్టీ శ్రేణులు, కార్యకర్తలు మరియు అభిమానులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ ని పార్టీ శ్రేణులు పుష్పగుచ్ఛాలతో, శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ నూకసాని బాలాజీ మాట్లాడుతూ, 2025లో పార్టీ బలోపేతానికి అందరూ కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రజా సమస్యలపై పోరాడుతూ, పార్టీ సిద్ధాంతాలను ప్రజలలోకి బలంగా తీసుకెళ్లాలని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉద్యోగులు, పంచాయతీరాజ్ ఉద్యోగులు, టీచర్ సంఘాల నాయకులు, తెలుగుదేశం పార్టీ జిల్లా కమిటి సభ్యులు, నియోజకవర్గ స్థాయి నాయకులు, మండల అధ్యక్షులు, కార్యదర్శులు, క్లస్టర్-యూనిట్-బూతు ఇంచార్జ్ లు, మరియు వివిధ అనుబంధ విభాగాల నాయకులు, కార్యకర్తలు కూటమి నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ముఖ్యంగా యువత, మహిళా నాయకుల పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ గోపీ మూర్తి ని అభినందిస్తున్న కొప్పినీడి సూర్య ప్రకాష్




**కృత్తివెన్ను,జనవరి 1 (వార్తాప్రభ) :** ఇటీవల జరిగిన తూర్పు పచ్చిమ గోదావరి జిల్లాల ఉపాధ్యాయ శాసన మండలి కి జరిగిన ఎన్నికలలో అపూర్వ విజయం సాధించిన ,తన పాత మిత్రుడైన బొర్రా గోపీ మూర్తి తో కలసి అభినందనలు మరియు శుభాకాంక్షలు తెలియ జేశారు. ఈ సందర్భంగా గతంలో కలసి పాల్గొన్న సభలు,సమావేశాలను గుర్తుచేసుకున్నారు.భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని సూర్య ప్రకాష్ కోరారు.

## దావోస్ సదస్సుకు హాజరుకానున్న ఏపీ సీఎం చంద్రబాబు, నారా లోకేశ్

● దావోస్ లో జనవరి 20 నుంచి వరల్డ్ ఎకనామిక్ ఫోరం సదస్సు

● ఈ నెల 19న దావోస్ బయల్దేరనున్న చంద్రబాబు బృందం

● 'షేపింగ్ ద ఇంటెలిజెంట్ ఏజ్' థీమ్ తో దావోస్ లో ఏపీ బృందం ప్రదర్శన

**విజయవాడ, జనవరి 1 (వార్తాప్రభ) :** స్విట్జర్లాండ్ లోని దావోస్ లో ప్రతి ఏడాది ప్రపంచ ఆర్థిక వాణిజ్య సదస్సు నిర్వహిస్తుండడం తెలిసిందే. 2025లో జనవరి 20 నుంచి 24 వరకు దావోస్ సదస్సు జరగనుంది. వరల్డ్ ఎకనామిక్ ఫోరం ఆధ్వర్యంలో ఐదు రోజుల పాటు జరిగే ఈ సదస్సుకు ఏపీ సీఎం చంద్రబాబు హాజరవుతున్నారు. ఏపీ ఐటీ, ఎలక్ట్రానిక్స్, విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్, కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు కూడా ఈ సదస్సులో పాల్గొననున్నారు. ఏపీలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను అంతర్జాతీయ సంస్థలకు వివరించేందుకు దావోస్ వేదికను ఉపయోగించుకోవాలని చంద్రబాబు భావిస్తున్నారు. ఇందుకోసం 'షేపింగ్ ద ఇంటెలిజెంట్ ఏజ్' థీమ్ తో ఏపీ బృందం దావోస్ లో ప్రదర్శన ఏర్పాటు చేయనుంది. దావోస్ పర్యటన కోసం చంద్రబాబు బృందం ఈ నెల 19న రాష్ట్రం నుంచి బయల్దేరనుంది. సీఎం వెంట పరిశ్రమలు, ఏపీ ఆర్థికాభివృద్ధి బోర్డు అధికారులు కూడా దావోస్ పర్యటనకు వెళ్లనున్నారు. ఈ సదస్సులో పాల్గొనే దిగ్గజ పారిశ్రామిక సంస్థలకు ఏపీలో అందుబాటులో ఉన్న వనరులు, పెట్టుబడులకు గల అవకాశాలను సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ వివరించనున్నారు. ఏపీలో టెక్నికల్ అడ్మినిస్ట్రేషన్, రెన్యూవబుల్ ఎనర్జీ తదితర అంశాలపై వివరించనున్నారు. రాష్ట్రంలో స్మార్ట్ సిటీలు, మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల గురించి అంతర్జాతీయ కంపెనీల ప్రతినిధులకు పరిచయం చేయనున్నారు.

## స్రవంతి ట్రస్ట్ ఆధ్వర్యంలో హనుమాన్ జంక్షన్ లో నూతన సంవత్సర వేడుకలు





**హనుమాన్ జంక్షన్,జనవరి 1 (వార్తాప్రభ) :** నూతన సంవత్సర వేడుకలు బుధవారం ఉదయం హనుమాన్ జంక్షన్ స్రవంతి చారిటబుల్ ట్రస్ట్ కార్యాలయంలో చైర్మన్ వీరమాచినేని సత్యప్రసాద్ శ్రీదేవి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా బాపులపాడు శ్రీ సాయి కృష్ణ కోలాట సమాజం వేసిన కోలాటం పలువురిని ఆకట్టుకుంది. ఎన్ టి ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసిన అనంతరం న్యూ ఇయర్ కేక్ ను పారిశుధ్య కార్మికులు, రిక్షా కార్మికులు , గీత కార్మికులు, వివిధ గ్రామాల నుండి వచ్చిన వారి చేతుల మీదుగా కట్ చేయించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ వీరమాచినేని సత్యప్రసాద్ శ్రీదేవి, దొడ్డపనేని వెంకట రమణ, వీరమాచినేని బుజ్జి, కడగల శ్రీనివాసరావు, అల్లంశెట్టి శ్రీనివాసరావు, బెనర్జీ , దయాల ప్రభాకరరావు, తోట నాగేశ్వరరావు, అక్కినేని రాఘవేంద్రరావు , గొట్టాపు వాసు, లయన్ తాడి రంగారావు, మొవ్వా రామారావు , మేడేపూడి రామ మోహన రావు, గారపాటి విజయలక్ష్మి , వడ్డిల్లి లక్ష్మీ, కంపసాటి కొండ , బోను ఉదయి, , కొమ్మిరిశెట్టి కుమార్ , ఉపాధ్యాయ వర్గం ,జర్నలిస్టులు, అంగన్వాడి టీచర్స్, పారిశుధ్య కార్మికులు , గీత కార్మికులు , మట్టి పని కార్మికులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సర శుభాకాంక్షలు



**విజయవాడ,జనవరి 1 (వార్తాప్రభ) :** బీసీ కార్పోరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ మరియు బీసీ సంక్షేమ శాఖ డైరెక్టర్ డాక్టర్ మల్లిఖార్జున ను ఈరోజు ఆయన కార్యాలయంలో బీసీ నాయకులు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలపడం జరిగింది.... ఈ కార్యక్రమములో విద్యుత్ బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి ముప్పసాని రామకృష్ణ,ప్రముఖ పారిశ్రామికవేత్త మందాల సూర్యనారాయణ, సీనియర్ జర్నలిస్టు వీర్ల శ్రీరాం యాదవ్, జర్నలిస్టు మిత్రులతో పాల్గొన్నారు

## మేయర్ కు శుభాకాంక్షలు వెల్లువ



**తిరుపతి,జనవరి 1 (వార్తాప్రభ) :** తిరుపతి నగరపాలక సంస్థ మేయర్ డాక్టర్ శిరీష కు బుధవారం అధికారులు, ప్రజా ప్రతినిధులు, బంధుమిత్రులు, అభిమానులు నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేశారు. తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో మేయర్ ఛాంబర్ నందు జరిగిన నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ 2025 నూతన సంవత్సరం సందర్భంగా రాష్ట్ర ప్రజలకు, నగర ప్రజలకు, అధికారులకు, ప్రజా ప్రతినిధులకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కొత్త సంవత్సరం మీకు మంచిని తీసుకొని రావాలని, సంతోషం , శాంతి, అదృష్టం,ప్రతి ఇంట సుఖసంతోషాలు చేకూరుతాయని కోరుకుంటున్నాను.

## అన్నదాతలకు కేంద్రం న్యూఇయర్ గుడ్‌న్యూస్.. డీఏపీపై కీలక నిర్ణయం

**అమరావతి, జనవరి 1 (వార్తాప్రభ) :** నూతన సంవత్సరం వేళ అన్నదాతల కోసం కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయాలు తీసుకుంది. రూ.1350కే 50 కిలోల డీఏపీ ఎరువు బస్తా అందజేయాలని నిర్ణయం తీసుకుంది. డీఏపీ ఎరువులపై అదనపు భారం కేంద్రమే భరించాలని నిర్ణయం తీసుకుంది. డీఏపీ ఎరువుల సబ్సిడీకి రూ.3,850 కోట్లు కేటాయించింది. 2014-24 వరకు ఎరువుల సబ్సిడీకి రూ.11.9 కోట్లు కేంద్రం ఖర్చు చేసింది. ఇక 2024లో మూడోసారి కేంద్రంలో మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రైతుల కోసం రూ. 6 లక్షల కోట్లతో 23 కీలక నిర్ణయాలు తీసుకుంది. మరోసారి రైతుల కోసం కొత్త సంవత్సరం వేళ తీపికబురు చెప్పింది. బుధవారం ప్రధాని మోడీ ఆధ్వర్యంలో కేంద్ర కేబినెట్ భేటీ అయింది. న్యూఇయర్ వేళ రైతుల కోసం ప్రత్యేకంగా మోడీ సర్కార్ కీలక నిర్ణయాలు తీసుకుంది. ఈ నిర్ణయాలను కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ వెల్లడించారు. కొత్త సంవత్సరంలో జరిగిన తొలి కేబినెట్ సమావేశంలో రైతుల కోసం కీలక నిర్ణయాలు తీసుకున్నట్లు తెలిపారు. రూ.1350కే 50 కిలోల డీఏపీ బస్తా అందించాలని నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. అలాగే ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన పథకంలో మార్పులు తీసుకొచ్చింది. ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన రూ.69,515 కోట్లకు పెంపు పెంచినట్లు చెప్పారు. అలాగే ఫండ్ ఫర్ ఇన్నోవేషన్ అండ్ టెక్నాలజీకి రూ.800 కోట్లుకేటాయించారు. సాంకేతికతను ఉపయోగించి త్వరితగతిన రైతుల పంటలకు పంట బీమా చెల్లింపు విధానానికి ఫండ్ ఫర్ ఇన్నోవేషన్ అండ్ టెక్నాలజీ తోడ్పడనుంది. ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన కింద నాలుగు కోట్ల మంది రైతులు లబ్ధి పొందుతున్నారు.

## బీసీ హాస్టల్ లో నూతన సంవత్సర వేడుకలు..



**పెనుగంచిప్రోలు,జనవరి 1 (వార్తాప్రభ) :** మండల కేంద్రం అయిన పెనుగంచిప్రోలు బీసీ హాస్టల్ లో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. పెనుగంచిప్రోలు మండల మాజీ జడ్పీటిసి గజ్జి కృష్ణమూర్తి యాదవ్ కేక్ కట్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపినారు, ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జిల్లేపల్లి సుధీర్ బాబు టీడీపీ నాయకులు నల్లపునేని కొండ,మహమ్మద్ ఆజాద్, పెనుగొండ రామారావు,కంభం చిరంజీవి, చల్లా గోపాలరావు,గోపి, పూర్ణ,తదితరులు పాల్గొన్నారు

# కొత్త సంవత్సరంలో సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా ముందుకు.. ఎమ్మెల్యే రాము

- గుడివాడ టిడిపి కార్యాలయం ప్రజా వేదికలో ఘనంగా జరిగిన నూతన సంవత్సర వేడుకలు..
- ఎమ్మెల్యే వెనిగండ్ల రాముకు శుభాకాంక్షలు తెలిపిన.. ప్రజలు, కూటమి నాయకులు మరియు కార్యకర్తలు
- అభిమానులు ఏర్పాటు చేసిన 100 కిలోల భారీ కేక్ కట్ చేసిన ఎమ్మెల్యే..






**గుడివాడ,జనవరి 1 (వార్తాప్రభ) :** నూతన సంవత్సరంలో సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా సీఎం చంద్రబాబు నాయకత్వంలో తామంతా ముందుకు వెళ్తున్నామని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు. టిడిపి కార్యాలయం -ప్రజా వేదికలో 2025 నూతన సంవత్సర వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. ప్రజలు, కూటమి నాయకులు, కార్యకర్తలు, మరియు అధికార అనధికార ప్రముఖులు ఎమ్మెల్యే వెనిగండ్ల రాముకు.. పుష్ప గుచ్చాలు, జ్ఞాపికలు అందిస్తూ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ముందుగా రాజేంద్రనగర్ లోని స్వగృహంలో.. దేవాదాయ శాఖ అధికారులు ఎమ్మెల్యే రాముకు శుభాకాంక్షలు తెలియచేశారు. వేద పండితులు ఆశీర్వచనాలు అందించగా, క్రైస్తవ మత పెద్దలు, మైనార్టీ మత పెద్దలు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ప్రజా వేదికలో జరిగిన వేడుకల్లో ఎమ్మెల్యే రాము పాల్గొన్నారు. ఈ సందర్భంగా గుడ్లవల్లేరు మండల టిడిపి నాయకులు ఏర్పాటుచేసిన 100 కిలోల నూతన సంవత్సర భారీ కేక్ ను కూటమి నేతలతో కలిసి ఎమ్మెల్యే రాము కట్ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ.. ఎన్నో ఆశలు, ఆనందాలు, సంతోషాలను మోసుకువస్తున్న కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతున్నామన్నారు. ఈ నూతన ఏడాది ప్రతి ఒక్కరి జీవితంలో సుఖ, సంతోషాలు, ఆనందాన్ని తీసుకురావాలని కోరుకుంటున్నానన్నారు. గడచిన ఏడాదిలో రాష్ట్ర ప్రజలు విధ్వంస, నియంతృత్వ పాలనను తరిమికొట్టి ప్రజాస్వామ్య పాలనను పునరుద్ధరించడం మంచి పరిణామం అన్నారు. ఆంధ్రప్రదేశ్ ను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నిలిపేందుకు సీఎం చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం అహర్నిశలు కృషిచేస్తోందన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా గుడివాడ అభివృద్ధి, ప్రజా సంక్షేమానికి తాను అన్ని విధాలుగా కృషి చేస్తానని ఎమ్మెల్యే రాము పునరుద్ఘాటించారు. గుడివాడ జనసేన పార్టీ ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్, ఎన్టీఆర్ స్టేడియం కమిటీ వైస్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, సీనియర్ టిడిపి నాయకులు పిన్నమనేని బాబ్జి, గుడివాడ బిజెపి కన్వీనర్ దావులూరి సురేంద్రబాబు, గుడివాడ టిడిపి అధ్యక్షుడు దింట్యాల రాంబాబు, రూరల్ మండల అధ్యక్షుడు వాసే మురళీ, నందివాడ మండల అధ్యక్షుడు దానేటి సన్యాసిరావు, గుడ్లవల్లేరు మండల అధ్యక్షుడు కొసరాజు బాపయ్య చౌదరి, పలువురు కూటమి నాయకులు, పెద్ద సంఖ్యలో ప్రజలు, పలువురు ప్రముఖులు ఎమ్మెల్యే రాముకు నూతన సంవత్సర శుభాకాంక్షలు చెప్పిన వారిలో ఉన్నారు.

## ఎమ్మెల్యే రాముకు శుభాకాంక్షలు తెలియజేసిన దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులు..



**గుడివాడ,జనవరి 1 (వార్తాప్రభ) :** కృష్ణాజిల్లా గుడివాడ దేవాదాయ ధర్మాదాయ శాఖ తనిఖీదారు వి సుధాకర్ గారు, శ్రీ భీమేశ్వర స్వామి వారి గ్రూపు దేవస్థానముల కార్యనిర్వాహణాధికారి కందుల వేణుగోపాలరావు లు ఆంగ్ల నూతన సంవత్సరం పురస్కరించుకొని గుడివాడ శాసనసభ్యులు వెనిగళ్ళ రాముని మర్యాదపూర్వకముగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆలయ మర్యాదలతో అర్చక స్వాముల వేద మంత్రములతో వేద ఆశీర్వచనమును తీర్థ ప్రసాదములను అందజేసారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు య్యెక్క వినూత్నమైన ఆలోచనకు అనుగుణంగా అందరికీ ఉపయోగపడే విధముగా పుస్తకములను పెన్నులను అందజేసి సత్కరించారు. అదేవిధంగా జనసేన గుడివాడ ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్, టిడిపి నాయకులు కామేపల్లి తులసి బాబు, స్టేడియం కమిటీ వైస్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు లను మరియు వివిధ హోదాలలో గల అధికారులను కలిసి శుభాకాంక్షలు తెలియజేయడమైనది. ఈ కార్యక్రమంలో గుడివాడ శ్రీ విఘ్నేశ్వర స్వామి వారి దేవస్థాన కార్యనిర్వాహణాధికారి యార్లగడ్డ శ్రీనివాసరావు (వాసు), నందివాడ గ్రూపు దేవస్థానం కార్యనిర్వాహణాధికారి లక్ష్మీ గారు మరియు ఇతర దేవాదాయ సిబ్బంది అధికారులు పాల్గొన్నారు.

## నేడు మాంటిస్సోరి హైస్కూలులో విజ్ఞాన ప్రదర్శన..




**గుడివాడ,జనవరి 1 (వార్తాప్రభ) :** కృష్ణాజిల్లా విద్యాశాఖ ఆధ్వర్యాన గురువారం గుడివాడ మాంటిస్సోరి ఉన్నత పాఠశాలలో జిల్లా స్థాయి ప్రదర్శన నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. జిల్లా విద్యాశాఖాధికారి పివి రామారావు బుధవారం సైన్స్ ప్రదర్శన ఏర్పాటు చేసిన పాఠశాలను సందర్శించారు. విశ్వేశ్వరయ్య ఇండస్ట్రియల్ & టెక్నలాజికల్ మ్యూజియం బెంగుళూరువారి సహకారంతో కమీషనర్ పాఠశాల విద్య, ఎస్ పిడి సమగ్ర శిక్ష, గౌరవ డైరెక్టర్ ఎస్ఆర్‌ఎ పర్యవేక్షణలో ఈ ప్రదర్శన నిర్వహిస్తున్నారు. కృష్ణాజిల్లా విద్యా శాఖాధికారి రామారావు, ఉపవిద్యాశాకాధికారి అయినంపూడి సంధ్యారాణి, మచిలీపట్నం ఉప విద్యాశాఖాధికారి బిఎస్సి సింగ్ ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా సైన్స్ ప్రదర్శన నిర్వహణకు ముఖ్యమైన కీలక కమిటీలను ఏర్పాటు చేశారు. ఇందులో ఇన్విటేషన్ & రిసెప్షన్ కమిటీ కన్వీనర్గా గుడివాడ ఎంఇవో ఐ.విజయ్, రిజిస్ట్రేషన్ కమిటీ కన్వీనర్గా నందివాడ ఎంఇవో జి.దేవిద్రరాజు, కల్చరల్ డెకరేషన్ కమిటీ కన్వీనర్గా పామర్రు ఎంఇవో పద్మావాణి, డిస్ప్లే కమిటీ కన్వీనర్గా పెదపారుపూడి ఎంఇవో సురేష్, క్రమశిక్షణ కమిటీ కన్వీనర్గా చల్లపల్లి ఎంఇవో గోపాల్, ఆహార కమిటీ కన్వీనర్లుగా గుడివాడ గుడ్లవల్లేరు ఎంఇవోలు బాలాజీ, గోపాలరామ్, డాక్యుమెంటేషన్ మరియు పబ్లిసిటీ కమిటీ కన్వీనరుగా జిల్లా ఎగ్జామినేషన్ బోర్డు కార్యదర్శి షేక్ జానీ సాహెబ్, బహుమతి ప్రధాన కమిటీ కన్వీనర్గా జిల్లా సైన్స్ అధికారి మహమ్మద్ జాకీర్ అహ్మద్ లు నియమితులయ్యారు. ఈ కమిటీకి సహాయకులుగా కృష్ణాజిలాకు చెందిన ఎంఇవో అధికారులు, ప్రధానోపాధ్యాయు లు, సీనీయర్ సబ్జెక్ట్ ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది నియమితుయయ్యారు. పిల్లలు సృజనాత్మకతకు అద్దం పట్టేవిధంగా ప్రభుత్వ యాజమాన్య పాఠశాలల్లోని 8,9,10 తరగతి ఉపాధ్యాయులు, భౌతిక శాస్త్రం, రసాయన శాస్త్రం, గణితం, ఎర్త్ స్పేస్ సైన్స్ పర్యావరణ శాస్త్రం, ఇంజనీరింగ్, కంప్యూటర్ బయోకెమిస్ట్రీ తదితర అంశా ల్లో జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొనాలన్నారు. జిల్లా స్థాయిలో జరిగే ఈ సైన్స్ ఫెయిర్ టాలెంట్ పోటీలను విజయవంతం చేయాలని సీనియర్ ఉపాధ్యాయులు డా॥ ఎమ్మెస్వీ సత్యనారాయణబాబు విజ్ఞప్తి చేశారు.

## రాష్ట్రస్థాయిలో బంగారు పతకం సాధించిన ఎన్.టి.ఆర్. స్టేడియం పవర్ లిఫ్టర్..



**గుడివాడ,జనవరి 1 (వార్తాప్రభ) :** ది. 22 నుండి 24 వరకు విజయవాడ, కృష్ణలంక లోని గవర్నమెంట్ జూనియర్ 68వ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్కూల్ గేమ్స్ పవర్ లిఫ్టింగ్ పోటీలు జరిగాయి. ఈ పోటీలలో స్థానిక ఎన్.టి.ఆర్. స్టేడియం జిమ్ కు చెందిన పవర్ లిఫ్టర్స్ ఇరువురు విజయం సాధించినారు. వివరముల ప్రకారం "కాళి చరణ్ రుత్విక్" 66 కేజీల శరీర బరువు విభాగంలో మొత్తం 265 కేజీలు బరువు నెత్తి "బంగారు పతకం" సాధించినాడు. మరియు " నల్లగొండ లీల అజయ్" 53 కేజీల శరీర బరువు విభాగంలో మొత్తం 285 కేజీలు బరువు నెత్తి "వెండి పతకం" సాధించినాడు. త్వరలో జరగబోవు జాతీయ స్కూల్ గేమ్స్ నందు వీరివురు ఆంధ్రప్రదేశ్ స్కూల్ గేమ్స్ జట్టు తరుపున ఎన్నిక కాబడినారు. ఎన్.టి.ఆర్. స్టేడియం జిమ్ కోచ్ మారెళ్ళ వెంకటేశ్వర రావు, జంపా ఉషా కుమారిల శిక్షణలో ఈ క్రీడాకారులు విజయాన్ని సాధించినారు. ఎన్.టి.ఆర్. స్టేడియం కమిటీ వైస్ చైర్మన్, యలవర్తి శ్రీనివాస రావు, సంయుక్త కార్యదర్శి కిలారపు రంగ ప్రసాద్ లు విజయం సాధించిన క్రీడాకారులని మరియు శిక్షణ ఇచ్చిన కోచ్‌లను అభినందించినారు.

## ప్రైవేట్ స్కూల్స్ క్రీడలలో త్రివేణి విద్యార్థుల ప్రభంజనం



**గుడివాడ,జనవరి 1 (వార్తాప్రభ) :** ఏపీ ప్రైవేట్ స్కూల్స్ డెమోక్రటిక్ అసోసియేషన్ అధ్వర్యంలో నిర్వహించిన క్రీడా పోటిలలో త్రివేణి ఇంగ్లీషు మీడియం విద్యార్థులు ప్రతిభ కనబర్చి విజేతలుగా నిలిచారు. మంగళవారం స్థానిక పాటిమిద త్రివేణి ఇంగ్లీషు మీడియం స్కూల్‌లో విజేతలుగా నిలిచిన విద్యార్థులను అభినందించే కార్యాక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ ఎన్. శివశంకర్ మాట్లాడుతూ డివిజన్ స్థాయి క్రీడా పోటీలలో త్రివేణి విద్యార్థినీ, విద్యార్థులు 200 మీటర్లు పరుగు పందేంలో ఎం. కెశ్వనాథ్‌కు ప్రథమ, కె.వరలక్ష్మీ, ద్వితీయ, ఓ.కౌశిక్, సీతయ్య, లాంగ్ జంప్‌లో జి. జోషిత్‌కు ద్వితీయ, షార్ట్‌పుట్ లో బి.పవన్‌కు ప్రథమ, ఖో-ఖో ప్రథమ, కబడ్డిలో ద్వితీయ తదితర విభాగాలలో మొత్తం 32 బహుమతులు సాధించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విజేతలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి బాస్కెట్‌బాల్ పోటీలలో మాంటిస్సోరి ఇం.మీ. విద్యార్థుల ప్రతిభ



**గుడివాడ,జనవరి 1 (వార్తాప్రభ) :** చిత్తూరు జిల్లా యాదమరి మండలం లోని పీ. ఈ.ఎస్. పాఠశాలలో రెండ్రోజుల పాటు నిర్వహించిన 5వ రాష్ట్ర స్థాయి బాస్కెట్‌బాల్ పోటీలలో.. బాలుర విభాగంలో మాంటిస్సోరి విద్యార్థులు బంగారు పతకం కైవసం చేసుకొని వారీ సత్తా చాటారు. ఈ పోటీల్లో 33 పాఠశాలల జట్లు పాల్గొనగా వారిలో మాంటిస్సోరి విద్యార్థులు అబ్దుల్ రెహమాన్, జ్యోతి గణేష్, శివ, ధనుష్, రాజేష్ లు విశేష ప్రతిభ కనబరచి జట్టు విజయానికి దోహదపడ్డారు. విద్యార్థులను పాఠశాల ప్రెసిడెంట్ వి.లక్ష్మి, కరస్పాండెంట్ పి.వి.వి. రమాదుర్గ మరియు కార్యవర్గ సభ్యులు ప్రత్యేక శుభాకాంక్షలు, అభినందనలు తెలియచేసారు. పాఠశాల ప్రధానోపాధ్యాయిని జి. పద్మావతి, పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు జి. శ్రీనివాస్, మరియు ఎమ్ సత్య అన్వేష్ లు విద్యార్థులకు శుభాకాంక్షలు మరియు ఆశీస్సులు తెలియచేసారు.

## 2025 వాసవి క్లబ్ వనిత విదర్భ జోన్ చైర్ పర్సన్‌గా చీదేళ్ల లక్ష్మీ..

- 2024 సం॥లో మొత్తం 24 అవార్డ్సు సాధించిన ఘనత..
- క్లబ్ పూర్వపు అధ్యక్షులు ఆధ్వర్యంలో సత్కార కార్యక్రమం..



**గుడివాడ,జనవరి 1 (వార్తాప్రభ) :** జోన్ లెవల్లో రీజియన్ లేవల్లో డిస్ట్రిక్ట్ లెవల్స్ ఇంటర్నేషనల్ లో మొత్తం 24 అవార్డ్స్ సాధించిన ఘనతతో పాటు వీరి సేవలకు మెచ్చి 2025 జోన్ చైర్ పర్సన్ గా వాసవి క్లబ్ వనిత విదర్భ గుడివాడ అధ్యక్షురాలు చీదెళ్ళ లక్ష్మి గారు ప్రమోషన్ అందు కోవటం అభినందనీయమని ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ తాతా రజని కుమారి మరియు క్లబ్ పూర్వపు అధ్యక్షులు పలువురు పేర్కొన్నారు. చీదేళ్ళ లక్ష్మి జోన్ చైర్ పర్సన్ గా ప్రమోషన్ అందుకున్న నేపథ్యంలో వాసవి క్లబ్ వనిత విదర్భ పూర్వపు అధ్యక్షుల ఆధ్వర్యంలో చిరు సత్కార సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వాసవి క్లబ్ వనిత విదర్భ కు వచ్చిన ఆవార్డ్సును ప్రదర్శించారు. ముఖ్యంగా 2024 సంవత్సరం రీజియన్ లో బెస్ట్ బి క్రియేటివిటీ అవార్డు తో పాటు సేవ పురస్కార అవార్డ్స్ మరియు డిస్కాన్ లో ఎక్సెంట్ ప్రెసిడెంట్, ఎక్సెంట్ సెక్రెటరీ, బెస్ట్ ట్రెజర్, ఎక్సెంట్ క్లబ్, ఎక్సెంట్ బటర్ మిల్క్ క్యాంప్, బెస్ట్ డాన్ టు డస్క్, మొత్తం పది అవార్డులు వచ్చాయి. జోన్ లెవిల్లో రీజియన్ లేవిల్లో డిస్ట్రిక్ట్ లెవిల్ లో ఇంటర్నేషనల్ లో మొత్తం 24 అవార్డ్స్ సాధించిన ఘనత వీరిది విరి సేవలకు మెచ్చి చిదెళ్ళ లక్ష్మి గారికి 2025 జోన్ చేర్ పర్సన్ గా ప్రమోషన్ అందు కోవటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వపు అధ్యక్షులు ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ తాతా రజని కుమారి మరియు పూర్వపు అధ్యక్షులు అయిన గోళ్ళ మధులత, కొత్త జ్యోతి రవ్వ గిరిజ జిల్లా సుధారాణి మరియు గ్రేటర్స్ కమిటీ విజయలక్ష్మి, రమాదేవి, సెక్రటరీ చలువాది లక్ష్మీ సురేఖ ట్రెజరర్ మండల సుజాత గోకవరపు రోహిణి బోండా వల్లి కమిటి నెంబర్స్ మరియు సభ్యులు అందరూ శుభాకాంక్షలు తెలియ జేశారు.

## ఒత్తిడి లేని విద్యా విధానమే ఉత్తమం..

- నేషనల్ గ్రీన్ క్రాప్టు రాష్ట్ర డైరెక్టర్ స్రవంతి



**గుడివాడ,జనవరి 1 (వార్తాప్రభ) :** ఒత్తిడి లేని విద్యా విధానం ఉత్తమమని నేషనల్ గ్రీన్ క్రాప్టు రాష్ట్ర డైరెక్టర్ పసుపులేటి స్రవంతి అన్నారు. స్థానిక రాజేంద్రనగర్, సత్యనారాయణపురం లోని విద్యాలయ, వికాస్ రెయిన్బో ఇంగ్లీషు మీడియం పాఠశాలను నేషనల్ గ్రీన్ క్రాప్టు రాష్ట్ర డైరెక్టర్ స్రవంతి సందర్భంచారు. ఈ సందర్భంగా అమె 10వ తరగతి విద్యార్థిని విద్యార్థులకు ఎన్విరాన్మెంటల్ అవేర్నెస్ ప్రోగ్రాం నిర్వహించి, మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో ఒత్తిడి లేని విద్యా విధానం ఉత్తమమని, ప్రతి విద్యార్థి వ్యక్తిత్వ వికాసం పొందాలన్నారు. ప్రతి పాఠశాల 100శాతం ఫలితాలు సాధించాలన్నారు. సాధారణ విద్యార్థి కూడా వ్యక్తిత్వ వికాసం వలన.. అసాధారణ విద్యార్థిగా ఎదగడానికి అవకాశం ఉంటుందన్నారు. సేవ్ ఎనర్జీ, సేవ్ వాటర్, సేనోటు సింగిల్ యూస్ ప్లాస్టిక్, ఎడాప్ట్ సస్టైనబుల్ ఫుడ్ సిస్టం, రెడ్యూస్ వేస్ట్, ఎడాప్ట్ హెల్తీ లైఫ్ స్టైల్, రెడ్యూస్ ఈ వేస్ట్ మొదలైన అంశాలను తెలిపారు. ఈ కార్యక్రమంలో గుడివాడ ఎంఈఓ బాలాజీ, వికాస్ రెయిన్బో హై స్కూల్ కరస్పాండెంట్ పుట్టి రామచంద్రశేఖర్, విద్యాలయ డైరెక్టర్ బొప్పన వెంకట విజయభాస్కర్, సీఆర్పీ నాగలక్ష్మి, ఆర్జా ప్రసాద్, నేషనల్ గ్రీన్ కార్ప్స్ ప్రాజెక్ట్ ఆఫీసర్ గుత్తా సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## రూ. 24 కోట్ల సీఎంఆర్ఎఫ్ నిధుల విడుదల

- నూతన సంవత్సరంలో సీఎం చంద్రబాబు తొలి సంతకం
- 1,600 మంది పేదలకు అందనున్న ఆర్థికసాయం



**అమరావతి,జనవరి 1 (వార్తాప్రభ) :** నూతన సంవత్సరం తొలిరోజు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేదలకు లబ్ది చేకూర్చేలా సీఎంఆర్ఎఫ్ నిధుల విడుదలకు సంబంధించిన ఫైలుపై మొదటి సంతకం చేశారు. దీంతో 1,600 మంది దరఖాస్తుదారులకు రూ. 24 కోట్ల మేర నిధులు విడుదల కానున్నాయి. గత ఏడాది అధికారం చేపట్టిన దగ్గర నుంచి డిసెంబర్ 31 వరకు రూ. 100 కోట్లకు పైగా సీఎంఆర్ఎఫ్ నిధులు పేదవర్గాలకు ఇచ్చారు. 7,523 మందికి లబ్ది కలిగింది. బుధవారం ముఖ్యమంత్రి చంద్రబాబు తాజాగా చేసిన సంతకంతో రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు సీఎంఆర్ఎఫ్ కోసం విడుదల చేసిన నిధుల మొత్తం రూ. 124.16 కోట్లకు చేరింది. 9,123 మంది మొత్తంమ్మీద ప్రయోజనం పొందినట్లయ్యింది.

## నేడు గుడివాడలో జిల్లాస్థాయి సైన్స్ ఎగ్జిబిషన్ - డివైఈఓ పద్మరాణి



**గుడివాడ,జనవరి 1 (వార్తాప్రభ) :** జనవరి 2వ తేదిన గుడివాడ లోని మాంటిస్సోరి ఇంగ్లీషు మీడియం పాఠశాల కృష్ణాజిల్లా స్థాయి సైన్స్ విజ్ఞాన ప్రదర్శనను నిర్వహిస్తున్నట్లు డివైఈఓ ఐ. పద్మరాణి తెలిపారు. స్థానిక కాకర్లవీధిలోని డివైఈఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో అమె మాట్లాడుతూ జనవరి 2వ తేది కృష్ణా జిల్లాస్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహిస్తునట్లు తెలిపారు. ఈ సైన్స్ ఎగ్జిబిషన్‌లో 75 రకాల ప్రదర్శనలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర స్థాయి మంత్రులు జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యేలు, ఇతర శాఖల అధికారులు పాల్గొంటారన్నారు. ఈ సమావేశంలో పామర్రు ఎంఇఓ జి.పద్మావాణి, డిసిబి సెక్రటరీ జాన్‌సాహెబ్, ఉపాధ్యాయుడు పవన్ తదితరులు పాల్గొన్నారు.

## ఏపీడబ్ల్యుజేఎఫ్ డైరీని ఆవిష్కరించిన మంత్రి కొలుసు పార్థసారధి



**విజయవాడ,జనవరి 1 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (ఏపీడబ్ల్యుజేఎఫ్) 2025 మీడియా డైరీని బుధవారం బందరురోడ్డులో గల క్యాంపు కార్యాలయంలో సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి ఆవిష్కరించారు. అందరికీ ఉపయోగకరమైన సమాచారంతో క్రమం తప్పకుండా మీడియా డైరీని తీసుకొస్తున్నందుకు ఫెడరేషన్ను అభినందనలు తెలియజేశారు. తొలుత ఫెడరేషన్ నాయకులు మంత్రికి పుష్పగుచ్చం అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.ఆంజనేయులు, రాష్ట్ర నాయకులు కొండబాబు, ఎన్టీఆర్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కలిమిశ్రీ, ఎం.బి. నాథన్, జిల్లా నాయకులు చొప్పా రాఘవేంద్రశేఖర్ పాల్గొన్నారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188